
# బోస్కో మార్గం

కుటుంబ మాస పత్రిక VOL : 19 ISSUE : 8 AUGUST 2019 ఆగస్ట్ - 15/-



"వాస్తవంగా చెప్పాలంటే ...
స్వాతంత్ర్యం పొందుకోవడం కాదు,
దాన్ని మనం గెలుచుకోవాలి ..."

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

# బోస్కో మార్గం

కుటుంబ మాస పత్రిక

సంచిక : 8 సంపుటి 19 2019





ప్రచురణ కర్త, సంపాదకులు :
ఫా. సెబాస్టియన్ జాన్, యస్.డి.బి.

మేనేజింగ్ ఎడిటర్:
ఫా. యర్రమనేని బాలి ఎస్.డి.బి.
సెల్ : 9492415255

సర్క్యులేషన్ మేనేజర్స్ :
యస్. జ్యోత్స్న
సెల్ : 8330960969
యస్. వి. సుబ్బారావు
సెల్ : 9703372267

ఎడిటోరియల్ బోర్డ్ :
ఫా. పసల భాస్కర్ ఎస్.డి.బి.
బ్రదర్ చిన్నాబత్తుని గ్రెగోరి ఎస్.డి.బి.
శ్రీమతి బి. ఇన్నాశమ్మ
కె. రాజారెడ్డి



ప్రచురణాలయం:
డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్
రింగ్‌రోడ్ - గుంటూరు - 522 007
bmargam2014@gmail.com
donboscopublishinghouse@gmail.com

పత్రిక కావలసినవారు
ఎడిటర్, ప్రచురణాలయం పేరిట
M.O.చేసి పొందవచ్చును.

| | | |
|---|---|---|
| సంవత్సర చందా | : | 110 రూ. |
| రెండు సం॥లకు చందా | : | 160 రూ. |
| జీవిత చందా | : | 1000 రూ. |
| విడి పత్రిక | : | 15 రూ. |


## లోపలి పేజీల్లో ...


| | |
|---|---|
| 03 | 'నేటి యువతకు' స్వాతంత్ర్యం అంటే? |
| 05 | మరియ - స్వర్గారోపిత మాత |
| 07 | ఓ గురువా ! నీ ప్రథమ కర్తవ్యం .... |
| 09 | యువతలో సంఘర్షణలు |
| 11 | కతోలిక విద్యా రంగంలోని నాయకుల యొక్క ఆధ్యాత్మిక పరిణామం |
| 13 | దోమినిక్ సావియో యౌవ్వన జీవితం |
| 16 | సహాయమాత సాక్ష్యాలు |
| 17 | ధన కాంక్ష |
| 19 | మా మంచి తల్లి మరియమాత |
| 21 | క్రైస్తవుడే నిజమైన దేశ భక్తుడు |
| 23 | వ్యవసాయ శాస్త్రవేత్తగా .... |
| 24 | సలేషియా సమాచారం |
| 26 | బైబిల్ క్విజ్, రాజకీయ వార్తలు |

సంపాదకీయం

# 'నేటి యువతకు' స్వాతంత్ర్యం అంటే?



మన దేశ స్వేచ్ఛా స్థితిపై తరచూ చర్చలు జరుగు తుంటాయి. సమాజంలోని వివిధ సంకెళ్ళనుండి వారు విముక్తి పొందలేదని పౌరులు తరచు భావిస్తుంటారు. స్వేచ్ఛ అనేది చాలా ఆత్మాశ్రయ పదం. అందువల్ల ప్రతి ఒక్కరు వారి స్వంత నిర్వచనంతో ముందుకు వస్తారు. ప్రజలందరూ ఒకే పరిస్థితిలో స్వేచ్ఛగా ఉండలేరు, ఒక దేశంలోని గౌరవప్రదమైన పౌరులు ఏమి చేయాలనుకుంటున్నారో అదే సంపూర్ణమైన స్వేచ్ఛ. ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే, దేశ ప్రజలు తమ స్వేచ్ఛా స్థాయిపై పెద్దగా సంతృప్తి చెందలేరు. ఈ అసంతృప్తికి కారణాలు చాలా ఉన్నాయి – నేరం, అవినీతి, లింగ అసమానత మరియు అనేక ఇతర విషయాలు ఒక వ్యక్తికి మాత్రమే దోహదపడతాయి కాని దేశాన్ని మాత్రం అణచివేస్తాయి.

**ఎంపిక చేసుకునే స్వేచ్ఛ:** యువతకు స్వేచ్ఛ అంటే పరిణామాల గురించి ఆలోచించకుండా వారు ఏమి చేయాలనుకుంటున్నారో ఖచ్చితంగా ఎంచుకోగలగటం. అర్ధరాత్రి బయటకు వెళ్ళడం లేదా ఉదయాన్నే పరుగెత్తడం, ఇలా పౌరులందరూ దేశంలోని కొన్ని నగరాల్లో ఈ స్వేచ్ఛను ఆస్వాదించలేరు. అలా కాకుండా, యువతీ యువకులు వారి నిర్ణయాలు చరిత్రకు విఘాతం కలుగకుండా, మూలాలను మార్చకుండా, నిజాయితీతో స్వేచ్ఛను అనుభవించడం అలవరచుకోవాలి. వారికి ఒక అమూల్యమైన జీవితం ఉంది. వారు దానిని ఎలా జీవించాలో నిర్ణయించుకోవడానికి, ఎన్నుకోవటానికి స్వేచ్ఛగా ఉండాలి.

**భయం లేకుండా జీవించడం:** స్వేచ్ఛగా ఉండడం అంటే నిర్భయంగా ఉండటం. స్వేచ్ఛలేకుండా భయంతో యువతీ యువకులు ఈ దేశంలో ఎందుకు జీవించాలి? సమాజం వారి భుజాలపై విసిరిన సవాళ్ళకు, మోపిన బాధ్యతలకు యువత ఎందుకు భయపడాలి? మగవారితో స్నేహం చేయడానికి ముందు మహిళలు రెండుసార్లు ఎందుకు ఆలోచించాలి? టాక్సీలలో ప్రయాణించడం నుండి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వరకు పౌరులు భయం లేకుండా తమ జీవితాన్ని గడపగలగాలి.

**ప్రతిదానిపై నిషేధాన్ని ఎదుర్కోకపోవడం:** ప్రతిదానిపై నిషేధాన్ని ఎదుర్కోకపోవడం, ప్రభుత్వం కనుగొన్న ప్రతిదాన్ని నిషేధించడం, దేశ పౌరులకు అది అనుచితం. వారిని కూడా

సంప్రదించకుండా ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వారి స్వేచ్ఛకు విరుద్ధమే. దీనినే యువత స్వేచ్ఛ అని పిలుస్తారు. మనమందరం మీడియా ప్రదర్శించే ఇతర విషయాలను చూసేటప్పుడు సరైన విచక్షణతో వ్యవహరించాలి. అంతేకాని, డాక్యు మెంటరీలు మరియు చలనచిత్రాలను నిషేధించడం ద్వారా దేశం అభివృద్ధి చెందడానికి సహాయపడదు, ప్రపంచంలోని ప్రతిదీ వారి అభిరుచికి అనుగుణంగా తయారు చేయబడదు అనే వాస్తవాన్ని ప్రతిఒక్కరు అర్థంచేసుకోవాలి.

**అంగీకరించబడటం:** సమాజం మరియు చుట్టు ప్రక్కల ప్రజలు అంగీకరించడం యువతకు స్వేచ్ఛ యొక్క మరొక రూపం. యువతకు మద్దతు ఇవ్వకుండా మరియు వారు పాశ్చాత్య ప్రభావంలో ఉన్నారని లేదా తమను తాము ఎంపిక చేసుకునేంత వయస్సులో లేరని చెప్పి వారిని కొట్టిపారేసే మిలియన్ల మంది ఉన్నారు. ఈ రెండు భావాలు పూర్తిగా తప్పు అని యువత వాటి నుండి వైదొలగాలని కోరుకుంటుంది. భాగస్వామిని ఎన్నుకోవడం, వారు చేయాలనుకుంటున్న పనిని చేయడం, వారు ఏ రకమైన దేశంలో జీవించాలనుకుంటున్నారో... ఇవన్నీ వారి హక్కులలో ఒక భాగం. మరియు వారికి ఆ విషయాలను అర్థమయ్యేలా చెప్పాలి.

**స్వేచ్ఛగా ఉండడం అంటే నమ్మకంగా ఉండడం:** యువకులు తమ గురించి ఖచ్చితంగా తెలుసుకోవడం మరియు వారిని వారే గుర్తించడం. గర్వపడే ప్రదేశంలో ఉండటం ... ఇవన్నీ స్వేచ్ఛకు సంబంధించిన విషయాలు. కానీ ప్రపంచం మాత్రం ఈ విధంగా ఆలోచించదు. అయినప్పటికీ, యువకులు నిరాశచెందకుండా ముందుకు సాగిపోవాలి. సాధారణంగా భారతీయ పౌరులు తమను తాము రక్షించుకుంటూ, ఇతరులను, దేశాన్ని రక్షించే గుణాన్ని కలిగియుంటారు. ఇక్కడ యువకులు భారతీయులుగా పిలువబడటానికి అర్హులని నిరూపించాలి. ఎవరైనా ఎందుకు అలా చేయాలి? ఎవరైనా తమ మాతృభూమిని, తమ దేశాన్ని ప్రేమిస్తున్నారని ఎందుకు నిరూపించాలి?

స్వేచ్ఛ చాలా ఆత్మాశ్రయ పదం కావచ్చు, కానీ ఈ దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఉండటానికి అర్హులు. యువత తమ సొంత నేలపై, తమ సొంత గడ్డపై ఎందుకు దూరమయ్యారని ఆలోచించాలి యువత దేశం యొక్క భవిష్యత్తు అని, మరియు మేము చాలా ఆశించాము అని మనం చెప్పినప్పుడు, వారికి మనం ఏ సందేశాన్ని అందిస్తున్నాము? వారికి నిరాకరించబడిన వాటి గురించి కూడా మనం తెలుసుకుంటున్నామా? దేశం ప్రగతి శీలమయ్యే బదులు, యువత దాని పర్యవసానాలను భరించడానికి మాత్రమే జీవించాల్సియుంటుంది.

అందువలన, బాధ్యతాయుతమైన స్వేచ్ఛను యువతకు అందించడానికి కృషిచేయాలి. వారు ఆశించే రీతిలోనే ఆలోచిస్తూ, అవసరమైనప్పుడు చేయూతనిస్తూ, ప్రక్కదారి పట్టకుండా సరైన బాటలో నడవడానికి ధృఢమైన సంకల్పాన్ని ఒసగాలి. అప్పుడే , వారు నిజమైన స్వేచ్ఛవైపు పరుగెత్తగలరు. **స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జైహింద్.**

**– ఫా. యర్రమనేని బాలి** ఎస్.డి.బి.



**దేవమాత మోక్షారోపణ మహోత్సవం మరియు స్వాతంత్ర్య దినోత్సవ పండుగ శుభాకాంక్షలు**



# మరియ - స్వర్గారోపిత మాత



డా॥ కె. రాజారెడ్డి, గుంటూరు
ఫోన్ : +91 9848185177

మరియమాత ఇహలోక జీవితం తరువాత మోక్షారోపణము చెందారనునది శ్రీసభ విశ్వాస సత్యం. ఆగస్ట్ 15 వ తేదీన మరియ మోక్షారోపణ ఉత్సవమును కొనియాడుతున్నాము. అదేరోజున మన దేశ స్వాతంత్ర్య దినోత్సవమును కూడ జరుపుకొంటాము. ఇది రాజకీయ స్వాతంత్ర్యమునకు గుర్తు. కాని మరియ మోక్షారోపణము ఆత్మ శరీరాల నిత్యత్వమును పొందుటకు గుర్తు.

**విశ్వాస ప్రకటన :** మరియమాత మరణం తరువాత ఆత్మ శరీరములతో మోక్షమునకు ఎత్తబడినదని 12 వ భక్తినాథ పాపుగారు 1950 నవంబరు 1 వ తేదీన శ్రీసభ విశ్వాస సత్యంగా ప్రకటించారు. ఆగస్ట్ 15 న మరియమాత మోక్షారోపణ ఉత్సవముగా నిర్ణయించారు.

**దర్శనములు :** మరియమాత వేరు వేరు కాలాలలో వేరు వేరు ప్రాంతాలలో దర్శనమై సందేశాలు ఇవ్వడం, ఆమె మోక్షంలో సజీవంగా వున్నదని రుజువగుచున్నది. 16వ శతాబ్దంలో భారతదేశం, తమిళనాడు రాష్ట్రం, వేళాంగణి గ్రామములోను, 19 వ శతాబ్దంలో ఫ్రాన్స్ దేశము, లూర్థునగరములోను, 20వ శతాబ్దంలో పోర్చుగల్ దేశం, ఫాతిమా నగరంలో... ఇలా అనేక మారులు ప్రత్యక్షమయ్యారు.

**శరీర ఉత్థానం :** మరణము ముగింపుకాదు. మరణించుట అనగా పరలోకంలో ప్రవేశించుటయే. మరణించినవారి శరీరం శిథిలమవుతుంది. కాని ఆత్మ దేవుని చెంతకు చేరుతుంది. శిథిలమైన శరీరం లోకాంతమున తిరిగి మహిమ శరీరంగా లేపబడుతుంది. వారి ఆత్మ వారి మహిమ శరీరంతో తిరిగి ఐక్యమవుతుంది. ఇదే శరీర ఉత్థానం. మానవుల శరీర ఉత్థానం లోకాంత్యమున జరుగుతుంది.

కాని మరియమాత శరీర ఉత్థానం ఆమె మరణించిన తరువాతనే జరిగింది. ఆమె పవిత్ర దేహం నశించిపోలేదు. ఆత్మ, మహిమ శరీరములతో మనుష్య స్వభావంతో ఉత్థాన యేసు ప్రభువు చెంత పరలోకంలో ఉన్నారు. "అనుగ్రహ

పరిపూర్ణురాలా! నీకు శుభము" (లూకా 1:28) అను వాక్యం ద్వారా అన్ని విశేష వరములను మరియమాత దేవుని నుండి పొందారని పునీత అల్బర్టుగారు బోధించారు.

**దేవుని ప్రియులు :** పూర్వ నిబంధనలో కొందరు భక్తులు ఇహలోక జీవితం తరువాత తమ శరీరాలతో పరలోకమునకు కొనిపోబడ్డారు. హనోకు ప్రభువునకు ప్రీతికరముగా జీవించారు. ప్రభువతనిని స్వర్గమునకు కొనిపోయారు (సీరా 44:16). ఏలియా ప్రవక్తను సుడిగాలిలో నిప్పు గుఱ్ఱములు లాగెడి అగ్ని రథమున స్వర్గమునకు గొనిపోయారు (2రాజులు 2:11).

**దివ్యరూపధారణ :** నూతన నిబంధనలో తాబోరు పర్వతముపై యేసు రూపాంతరం చెందారు. యేసుతో మోషే, ఏలియాలు సంభాషించుచున్నట్లు శిష్యులు చూశారు. పూర్వ నిబంధన కాలంలోని మోషే, ఏలియాలు చాలాకాలం తరువాత నూతన నిబంధన కాలంలో దర్శనమయ్యారు.

**తెరువబడిన సమాధులు :** యేసు మరణించిన తరువాత సమాధులు తెరువబడ్డాయి. మరణించిన పరిశుద్ధులలో అనేకుల దేహములు లేపబడ్డాయి. యేసు పునరుత్థానము తరువాత సమాధులనుండి బయటకు వచ్చి పవిత్రనగరమును ప్రవేశించి అనేకులకు కనిపించారు (మత్తయి 27:52, 53).

పై సంఘటలన్నీ పునరుత్థానము, మోక్షారోపణం యొక్క ఛాయలే. యేసు మరణించి మూడవ రోజున ఉత్థానుడయ్యారు. మృతులు లేవనెత్తబడుదురని ధృవ పరచుటకు క్రీస్తు మృత్యువు నుండి లేవనెత్తబడెను. క్రీస్తును విశ్వసించినవారు ఆయన యందు పునరుత్థానమగుదురు (1కొరింతి 15:20-22). యేసు ప్రభువే జీవమును పునరుత్థానమునై ఉన్నారు. యేసు ప్రభువును విశ్వసించువారు మరణించినను జీవిస్తారు (యోహాను 11:25). మరియమాత ప్రభువు చిత్త ప్రకారం జీవించి ఆయన పునరుత్థానములో పాలు పంచుకున్నారు.


**దేవుని ప్రేమ :** మరియమాత జననమే పరిపూర్ణ అనుగ్రహంతో నిండినది. మోక్షారోపణం ఆమెకు లభించిన అనుగ్రహ పూర్ణత యొక్క మహోన్నత రూపం. ఆమెకు లభించిన పిలుపుకు, ఆ పిలుపుకు ఆమె స్పందనకు సహజ పరిసమాప్తమే మోక్షారోపణం. దీనికి కారణం దేవుని గొప్ప ప్రేమ మాత్రమే. అమలోద్భవి, దేవునితల్లి, నిత్యకన్యక ఐన మరియమాత మోక్షారోపిత కావడం సమంజసమే.

**శాశ్వత నివాసము :** యేసు ప్రభువు తన శిష్యులతో "నేను వెళ్ళి మీకు ఒక నివాసమును సిద్ధపరచి మరల వస్తాను. "నేను ఉండు స్థలముననే మీరును ఉండునట్లు మిమ్ములను నా యొద్దకు చేర్చుకొంటాను" అన్నారు (యోహాను 14:3). ఈ వాగ్ధానమును మరియతల్లి పట్ల ప్రభువు తొందరగా నెరవేర్చారు. కనుక మరియమాత మరణము అనంతరము ఆత్మ, మహిమ శరీరములతో మోక్షానికి కొనిపోబడ్డారు.

**మనవిచేయు మాత :** మరియమాత మరణావస్థలో ఉన్నప్పుడు ప్రభువు శిష్యులు దిగులుగా ఆమె చుట్టు చేరగా, ఆ తల్లి వారితో ప్రేమగా "బిడ్డలారా! నేను పరలోకంలో మీ కొరకై ఇంకా ఎక్కువగా ప్రార్ధిస్తాను" అని వారిని ఓదార్చారు (పునీత క్రేటో ఆంద్రియాగారి మాటలు). ఆ తల్లి అన్ని దీవెనలకు మధ్యవర్తి. ఆమె దేవుని దయకు పాత్రురాలై మానవాళి మొరలను ఆయన పరిపూర్ణ ప్రేమకు సమర్పిస్తున్నారు. మానవ హృదయాలను ప్రభువునకు విధేయత చూపునట్లు "ఆయన చెప్పినట్లు చేయమని" నాడు, నేడు ఉద్బోధిస్తున్నారు. విశ్వాసులను తన మాతృ ప్రేమతో నడిపిస్తున్నారు. మరియమాత పరలోక రాజ్య మహిమలోనికి వెళ్ళటం, విశ్వాసులు కూడా పరలోక రాజ్యం చేరగలరని బోధిస్తున్నది. మనం పునరుత్థాన భాగ్యం పొందునట్లు, భారతదేశంలో దైవరాజ్యం విస్తరిల్లునట్లు ఆ తల్లిని ప్రార్థించుదాము. ఆమెన్.

### ఆణిముత్యాలు

- ధనంతో ఎలాంటి పనినైనా సాధింపవచ్చు, అనుకొనేవారు, ధనంకోసం ఎలాంటి పనైనా చేయడానికి వెనుదీయరని భావించవచ్చును. - హాలీఫాక్స్
- డబ్బువల్లగాక, మేధస్సువల్ల ఒక వ్యక్తి ధనవంతుడౌతాడు
- అసమానతనుంచి హింస, సమానతనుంచి అహింస పుడతాయి
- అత్యధిక సంఖ్యాకులైన పేదప్రజలను ఈ స్వేఛ్ఛాసమాజం ఉద్ధరించక పోతే, అల్పసంఖ్యలో ఉన్న భాగ్యవంతులను కూడా అది కాపాడలేదు - జాన్ యస్.కెన్నడి



# ఓ గురువా! నీ ప్రథమ కర్తవ్యం - తండ్రి చిత్తాన్ని నెరవేర్చడమే



బ్రదర్ అల్లం సాగర్ మనోజ్
రామాంతపూర్, హైదరాబాద్

“నా హస్త నిక్షేపణమువలన నాకు కలిగిన దేవుని వరమును సజీవముగా ఉంచవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను” (2తిమోతి 1:6). ఇవి పునీత పౌలుగారు తిమోతితో పలికిన మాటలు, నాకు యాజకులుగా సేవలు చేయుటకై అహరోను అతని కుమారులను ప్రతిష్ఠింపవలసిన నియమమిది. అభిషేక తైలమును కుమ్మరించి అతనికి శిరస్సున అభిషేకము చేయుము (నిర్గమ 29:1,7). దీనినే మనం తైలాభిషేకముగా లేదా హస్త నిక్షేపణగా భావిస్తాము. పరిశుద్ధ గ్రంథం సూచిస్తున్న ఈ తైలాభిషేకము ద్వారా దేవునికి గురువులు నివేదించబడుతున్నారు. ఈ విధంగా అపోస్తులులు ఎవరి మీద చేతులు ఉంచి ప్రార్థిస్తే, వారు పవిత్రాత్మను పొందుచున్నారు. గురువులు, అపోస్తలులు వారసులైన పీఠాధిపతుల హస్త నిక్షేపణ ద్వారా ఆ పనులలో అధికారములలో పాలివారమగుచున్నారు. ఈ హస్త నిక్షేపణ ద్వారా దేవుని పనిని కొనసాగించటానికి అధికారమును, శక్తిని పొందుచున్నారు. తద్వారా గురువులు వారి గురుపట్టాభిషేకములో పీఠాధిపతుల చేతుల ద్వారా హస్త నిక్షేపణము పొందుచున్నారు.

మరి ఇటువంటి సందర్భములో మనం గురుత్వంలోని మర్మమేమిటో సంపూర్ణముగా గ్రహించుదాం. బలహీనుల్ని, లోపపూరితుల్ని క్రీస్తు ఎంపిక చేసుకొని తన ముఖాన్ని ప్రదర్శిస్తున్నాడు. వీరు క్రీస్తుకు అవసరమా? వీరు లేకుండా తన పనిని చేసుకోలేడా? క్రీస్తుకు స్వరాన్ని ముఖాన్ని, చలనాన్ని, ఉద్వేగాన్ని ఈలోకంలో గురువులు ఇస్తున్నారు. వీరి చిన్న సహకారం ద్వారా ప్రభువు తన రక్షణ కార్యాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ గురువుల ద్వారా తన మహిమను, శక్తిని క్రీస్తు ప్రదర్శిస్తాడు. ఈ విషయాన్ని సంఘస్థులు మరచిపోతున్నారు. బలహీనులు, దివ్యుడు, పరిపూర్ణుడు అగు క్రీస్తుని రూపాలుగానుండ సాహసం చేస్తున్నారు. కాని ఈ సాహస ప్రయత్నంలో గురువులు చాలాసార్లు విఫలమవ్వవచ్చును. మనుష్యులుగా వారు విఫలమవ్వ వచ్చును. కాని వారి ద్వారా పనిచేస్తున్న క్రీస్తు ఎప్పటికి నీ విఫలం కాడు అని మనం పరిపూర్తిగా గ్రహించాలి.

ఈ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో గురువులపట్ల జరుగుతున్న పరిణామాలు చాలా చేదుగా, బాధగా ఉన్నాయి. గురుత్వం గొప్ప వరం, వ్యక్తిగతంగా గురువుకు దేవుడిచ్చిన వరం. సమష్టిగా సంఘానికి ఇచ్చిన వరం. గురుత్వం గొప్ప కృపావరం. గొప్ప సిలువ కూడా. ఈ రెండూ గురుత్వపు రెండు స్తంభాలు. బాధ్యతాయుతంగా ప్రవర్తించిన ఈ సిలువ మహిమ సోపానం కాగలదు. అయితే ఈ ప్రస్తుత సమాజంలో మనం గురువుల్ని చాలా సులభముగా విమర్శింస్తుంటాము. ప్రత్యేకించి గొప్ప సంక్షోభాన్ని గురువులు ఎదుర్కొంటున్న ఈ నవీన కాలంలో గురువులపట్ల అభిమాన పూర్వక వైఖరి చాలా అవసరం. ఆ విధంగా కాకుండా గురువులను దొంగలుగా, దోపిడీ గాండ్రుగా, చెరిచేవారిగా, దోచుకొనే వారిగా చూడడం తప్పు అవుతుంది. అందుకే మన దృష్టి మారితే మన సృష్టి మారుతుంది.

ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుందాం! నా కుమారుడు వేరే విచారణలో ఒక గురువుగా మంచిగా పనిచేస్తున్నప్పుడు విశ్వాసులు లేనిపోని అపోహలతో, అనుమానాలతో ఆయన వ్యక్తిత్వాన్ని తప్పుడుగా ప్రచారం చేస్తే ఒక తల్లిగా నీ హృదయం చలించి పోతుంది. అదే విధంగా మరి నీ విచారణలో మంచిగా పనిచేస్తున్న గురువును నీవు విశ్వాస దృష్టిలో చూడకుండా, లేనిపోని అపోహలతో, అనుమానాలతో చూస్తే ఆ గురువు యొక్క తల్లి హృదయం చలించుకొనిపోదా! ఏ విధముగానైతే ప్రతి తల్లికూడా తన కొడుకు ఒక గురువుగా విచారణలో మంచిగా వుండాలి, మంచిగా అతనిని చూసుకోవాలని ఆశపడుతుందో, అదే విధంగా మన విచారణలోవున్న గురువులను అంతే ప్రేమతో, అనురాగంతో చూసుకోవాలి. మనకి ఒక సందేహం రావచ్చు, గురువుకూడా బలహీనుడే కదా! మనలాగే ఒక మనిషి కదా! అని అనుకోవచ్చు. ఔను, నశ్వరమైన ఈ మట్టి శరీరమును ధరించిన ప్రతి ఒక్కడు బలహీనుడే (సొలోమోను 9:14-15). పేతురు బలహీనుడని ప్రభువును ఎరుగనని ముమ్మారు బొంకినాడని, తిరుసభకు నాయకుడుగా చేయుటం మానుకోలేదు కదా! పేతురుగారిని ప్రభువు స్థాపించిన తిరుసభకు నాయకుడుగా చేశాడు. గురువు పాపములకు గురువే బాధ్యుడు.

చివరిగా, మన గురువుల కొరకు మనం నిరంతరం ప్రార్థించుదాం. క్రీస్తు ప్రభుని యాజక పదవిలో ప్రతి గురువు పునీత జాన్ మరియ వియాన్నిగారి వలె పవిత్రులుగా ఉండాలని కోరుదాం. పవిత్ర వియాన్నిలాగా శ్రీసభ పవిత్రతను దివ్య సంస్కారముల ద్వారా కాపాడాలని అభిలషించుదాం. ఈ సందర్భములో ప్రతి గురువు, కూడా పాలక పునీతుడైన వియాన్నిగారి ఆదర్శంలో, క్రీస్తు పలికినట్లు "ఇదిగో ఓ దేవా! నీ చిత్తము నెరవేర్చుటకు నేను ఇట వచ్చి వున్నాను" (హెబ్రీ 10:9) అంటూ దేవుని చిత్తాన్ని అనుసరించి పవిత్ర జీవితం జీవించాలి. ◆

## దేవుడు కరుణించునా?

**కొండవీటి అంతయ్య**, సత్తెనపల్లి

1. చేయి సాచియు సాయము సేయకుండ
పరుల సంపద దోచుటే పనిగ మారి
మానవత్వము లేకుండ మసలినపుడు
కలుగునెట్లయ్య దేవుని కరుణ మనకు?

2. తప్పుచేసిన వెంటనే యొప్పుకొనక
మంచి మార్గమునెప్పుడు యెంచుకొనక
పాప కూపము నందున ప్రబలినపుడు
కలుగునెట్లయ్య దేవుని కరుణ మనకు?

3. మాట తీయగ చెప్పుచు మాయ జేసి
వేసములు వేసి బాగుగా మోసగించు
కపట మన్నది బ్రతుకున కలిగి యుండ
కలుగునెట్లయ్య దేవుని కరుణ మనకు?

4. తగ్గియుండక సిగ్గుయు నెగ్గు లేక
గొప్ప మేమని యెప్పుడు చెప్పుకొనుచు
నీతి దప్పియు బ్రతికిన రోతగాను
కలుగునెట్లయ్య దేవుని కరుణ మనకు?

5. సేవలందున కాసుల యావ తోడ
స్వార్థ బుద్ధికి దాసులై సాగుచుండి
త్యాగమన్నది లేక వైభోగ మంద
కలుగునెట్లయ్య దేవుని కరుణ మనకు?

# యువతలో సంఘర్షణలు





సిస్టర్ టి. అల్ఫోన్స్ సి.ఎస్.ఎస్.ఏ.
నర్సరావుపేట, గుంటూరు జిల్లా
ఫోన్ : +91 9491893584

యువత ఒక ప్రత్యేకమైన సామాజిక వర్గం అనేది నేటి నిర్వివాదాంశము. బాల్యము, కౌమారదశ మరియు యవ్వన దశ ఎదుగుదల మధ్య అంటే 10 నుండి 13 సం॥లు వేచియుండే దీర్ఘకాలిక దశ. గతంలో పిల్లలు తమ కుటుంబ వృత్తికి అనుకూలంగా వుండి యవ్వనదశలో అడుగిడకముందే తమ వృత్తిని గురించి సంపూర్ణ అవగాహనతో వుండి మారిపోయేవారు. కాని ఇపుడు తన కుటుంబ వృత్తిని చేపట్టడం కాకుండా ప్రత్యేక నైపుణ్యతలు కలిగియుండడం కోసం క్రొత్త నైపుణ్య విలువలను నేర్చుకోవడం కోసం దీర్ఘకాలంగా వేచియుండి, ఎన్నో ప్రయత్నాలు చేసి ఎంతో డబ్బును వెచ్చించినాకూడ సరైన ఉద్యోగం దొరక్క నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారనేది అతిశయోక్తి కాదు.

గతంలో ఆధునిక పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థకు మొదటి అక్షరాస్యులు, మరియు క్రమ శిక్షణగల కార్మికులు అవసరం వుండేది. కాని ఇపుడు నైపుణ్యం కలిగిన కార్మికులు అనివార్యమైంది. నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా రూపొందడానికి 'ప్రత్యేక విద్య' అనే డిమాండ్‌ను తీర్చడానికి అందించబడుతోంది. ఆధునిక యువత 'ప్రత్యేకవిద్య' యొక్క ఉప ఉత్పత్తిగ ఎదుగుతున్నారు. అది ఎలాగంటే, శ్రామికులు ఫ్యాక్టరీ వ్యవస్థ యొక్క ఉత్పత్తి అయినట్లే, ఆధునిక యువత నేటి విద్యావ్యవస్థ యొక్క ఉత్పత్తిగ మారిపోయారు.

గతంలో విద్య ప్రధానంగా, ఉన్నత మరియు మధ్య తరగతి వారికి మాత్రమే పరిమితంగ వుండేది. కాని యిపుడు దిగువ తరగతి ఎస్సీ, ఎస్టీ, ఒబిసీ తరగతులతో సహా ప్రతి వ్యక్తి విద్యను ఆర్జించడం, సార్వత్రిక, చట్టపరమైన హక్కుగా కల్పించబడినది. ఈ విధంగా యువత భాగస్వామ్య ఆసక్తిని అభివృద్ధి చేశారు. ఈ ప్రక్రియలో ఒకే వయస్సుకలిగిన యువతలో పరస్పర అవగాహన వృద్ధి పొందుటకు చాలా ప్రకోపయోగంగా మారింది. ఈ రకమైన అనుభవం సార్వత్రిక విద్యను అభ్యసించడంలో, కంపెనీ పనులలో, ఆఫీసు, కార్యాలయసేవలలో యువతకు అనుభవం, మంచినైపుణ్య గుర్తింపును అందించాయి. కొన్నిసార్లు యువకులు నిబంధనలకు విరుద్ధంగా, మరియు విలక్షణమైన సాంస్కృతిక జీవన శైలిని ఆచరిస్తారు. ఈ రకమైన ఆలోచనాసరళి,

వేషభాషలు, విలక్షణమైన ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత గుర్తింపు, స్త్రీ పురుష భేదాలు, ధనిక పేద వర్గీకరణలాంటి అవలక్షణ ధోరణి నేటి విద్యావ్యవస్థ ద్వారా నేర్చుకుంటున్నారు. యిలాంటి పోకడలు 1950 తరువాత నుండి ప్రబలమయ్యాయి. రాజకీయ స్వాతంత్ర్యం మరియు ప్రజాస్వామ్య విలువలు యువతకు మరిన్ని హక్కులు కోరే అవకాశాన్ని, ఆవశ్యకతను కల్పించాయి. దీని ప్రభావం యువత, వారి లక్ష్యాలను, ఆకాంక్షలను సాధించడంలో అడ్డంకులుగ భావించే వ్యక్తులను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఇవన్నీ యిపుడు కుటుంబంలో తల్లి దండ్రులు మరియు పిల్లల మధ్య, విద్యా సంస్థలలో ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల మధ్య, విద్యార్థుల మధ్య, కార్యాలయాలలో అనుభవ ఉద్యోగులు మరియు యువత మధ్య అంతర్గత సంఘర్షణలకు దారితీస్తున్నాయి. 1950 నుండి 1990 కాలం వరకు ప్రచార మాధ్యమాలు, సాధారణ ప్రజల యువతపట్ల సముఖంగానే ఉండేవారు. కాని యిప్పటి యువతలో చాలా మార్పులు వచ్చాయి.

**యువత మార్పుకు కారణాలు :** పాశ్చాత్య సంస్కృతి ప్రభావం, వాణిజ్య వినోద దాయక మార్గాలనుండి ఆపాదించుకున్న విలువలు, పెరిగిన విశ్రాంతి సమయం, సంపదకూర్పు, తల్లి దండ్రుల అపరిమిత చేయూత వంటి అంశాలు పాత తరం ప్రజలతో విభేదించడానికి మరియు వ్యతిరేకించడానికి యువతను ప్రేరేపించాయి. పాశ్చాత్య సంస్కృతి, యువత వ్యక్తిత్వమును, సమానత్వమును నైతిక విలువలను మార్చింది. అంతేకాదు, వాణిజ్యపరమైన వినోదం, వారి వ్యక్తిగత లక్ష్యాలను, ఆశయాలను, ఆశలను నెరవేర్చుకోవడం కోసం, హింసా ప్రవృత్తిని యువతకు నేర్పింది. అంతేకాదు, 'పార్ట్ టైం విద్య' వారిని బిజీ జీవితం అనుమతించని పనులను చేయడానికి మరియు ఎక్కువ విశ్రాంతి, సమయాన్ని పెంచింది. దీనికితోడు తల్లి దండ్రుల తోడ్పాటు మరియు సంపద యువతను బాగా ప్రభావితం చేస్తుంది.

**సంఘర్షణలు :** ప్రభువు చెప్పినట్లు మనలో రెండు స్వభావాలు వుంటాయని మీకు తెలుసా? ఆ స్వభావాలు ఎప్పుడూ వాటికి వున్న బల సామర్థ్యాల సవాళ్ళు విసురుకుంటూ ఒకటిపై ఒకటి ఆధిపత్యం చెలాయించాలని సమయం కోసం ఎదురుచూస్తు వుంటాయి. ఆ రెండు స్వభావాలు ఏమిటంటే: మనలో వున్న 'మార్కెట్ ప్లేస్' వాటి మనస్థత్వం మరియు దేవుని ఆత్మ నివసించే ఆత్మ. ఇది సహజ మరియు అతీంద్రియ శక్తులమధ్య, మానవ దైవ స్వభావాలు మధ్య మంచికి, చెడుకి మధ్య జరిగే నిరంతర పోరాటం. దేవుని గృహాన్ని వ్యాపార స్థలంగా మార్చి పవిత్ర వస్తువులను అమంగళం చేసి, దేవాలయ పవిత్రతను కలుషితంచేసిన అలనాటి యూదా ప్రజలపై ఏసు ప్రభువు కొరడా ఝుళిపించారు. ఎంతో సౌమ్యులుగ వుండే ప్రభువు డబ్బు మార్పిడులు చేసే వారిపై కోపంతో ఊగిపోయారు. వారి ప్రధాన లక్ష్యం డబ్బే కాని మతం కాదు.

యిదే విధమైన రెండు స్వభావాలు మనలో ప్రతి మనిషిలో వుంటాయి. మనం వాటికి ఆకర్షితులమై రెంటిని సమానంగ మనలో బంధించాలనుకుంటాం. ఒకే సమయంలో రెంటిని ఆనందింప చేయాలనుకుంటాం. కాని అది అసాధ్యం. దేవుడి ద్రవ్యాన్ని ఒకే విధంగ సేవించలేం కదా! ఒక మనిషి ప్రాణానికి యింతని వెలకట్టగలమా! 2కొరింతి 6:16లో చెప్పబడినట్లు మనము దేవుని ఆలయము, సజీవ దేవుని ఆలయము. ప్రార్థన పూర్వకంగ చదువవలసిన పఠనం యోహాను 2:13-22.

**ధ్యానించండి :**

- మీ శరీరమనే ఆలయం ఎంత శుభ్రంగా వుంది?
- మీ పరలోక తండ్రి నివాసంపట్ల ఆసక్తి, భక్తి మీలో అగ్నిలా రగులుతుందా?
- దేవుని రాజ్యం కోసం తన శరీరాన్ని నలగగొట్టి మనకు రక్షణ ప్రసాదించిన ఏసు ప్రభువువలె మనమూ నలగగొట్టబడటానికి సిద్ధంగా వున్నామా?
- భగవంతునిపై నిశ్చల మనసు కలిగి ప్రార్థించుటకు వలసిన అనుగ్రహమును యివ్వవలసినదిగా ప్రార్థించండి.

***"దేవా నీవు ఆత్మ స్వరూపుడవు***
***నీవు చిత్తశుద్ధిని కోరువాడవు***
***నాలోవున్న చెడును నిర్మూలించుటకు నాకు చేయూత నివ్వు***
***నీలో నేను ఎదుగుటకు సహాయం చేయి***
***అపుడు నేను నీ న్యాయమైన మార్గాలను***
***నీ శాశ్వత జీవన పరమార్థమును యితరులకు బోధిస్తాను.***

**– జాన్ మిల్టన్**

# కతోలిక విద్యా రంగంలోని నాయకుల యొక్క ఆధ్యాత్మిక పరిణామం



సిస్టర్ బాల అమల పైరెడ్డి, సి.ఎస్.ఎస్.ఏ.
ఫిరంగిపురం, గుంటూరు జిల్లా
ఫోన్ : 9652502405



మంచి శక్తి, యుక్తి కలిగి క్రైస్తవులుగా దృఢ విశ్వాసముతో నడుస్తూ క్రైస్తవ విశ్వాస, విలువలతో కూడిన విద్యను అందించాలి అన్న శ్రీసభ లక్ష్య సాధనతో కృషిచేసేవారే నిజమైన క్రైసవ విద్యను అందించగల నాయకులు. ఇలాంటి వారితోనే క్రైస్తవ విలువలతో కూడిన విద్యను అందించడం సాధ్యమవుతుంది. సువార్త ద్వారా ప్రేరేపించబడి, శ్రీసభ చేపట్టిన ఈ విద్య అనే ప్రేషిత కార్యమునందు సహోద్యోగులాగా ఉంటూ, ఎంతో విలువైన కతోలిక సంస్కృతిని వారి పాఠశాలల్లో వారి బోధనా విధానాలతో పొందుపరచుకుంటున్నారు. ప్రార్థన దివ్య సంస్కారములు, పరిశుద్ధ గ్రంథ పారాయణం శ్రీసభ సిద్ధాంతాలు మరియు క్రైస్తవ విద్య యొక్క ఉద్దేశ్యమును గురించిన పూర్తి అవగాహన కలిగి వారి ఆధ్యాత్మిక జీవితాన్ని మెరుగు పరచుకుంటూ, క్రీస్తు ప్రభువుతో వారికిగల సంబంధాన్ని లోతుగా పెంపొందించుకుంటారు. ఈ విధమైన ఆధ్యాత్మిక చింతన, ఒక నాయకుడిగా నాయకురాలిగా వారి యొక్క ప్రేమగుణాన్ని తట్టిలేపి, వారిని వారు ఇతరులకు అందుబాటులో ఉంచుకునేలా చేస్తుంది. తద్వారా వారి విశ్వాసం మరియు విద్యా నిబద్ధత మరింతగా బలోపేతము కావింపబడతాయి.

ఇలాంటి విద్యా నిబద్ధత కలిగిన నాయకులే, శ్రీసభ చేపట్టిన విద్యా కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తారు. నిబద్ధత కలిగిన ఒక కతోలికునిగా, కతోలికురాలిగా వీరు శ్రీసభ బోధనలను, సువార్త నైతిక విలువలను అర్థం చేసుకొని అంగీకరిస్తారు. ఒక క్రైస్తవుడిగా, క్రైస్తవురాలిగా వారుపొందిన పిలుపు, వారి విశ్వాస జీవితాన్ని, నిబద్ధతను అంకిత భావాన్ని తీర్చిదిద్దుతుంది. వారు చాలా ఉత్సాహంగా పాఠశాలనందు ఏర్పాటు చేయు ప్రతి దివ్య సంస్కారమునందును, ప్రతి మతపరమైన కార్యక్రమమునందును పాల్గొంటూ, ఈ మార్గంలో తమను తాము ఎలా అభివృద్ధి పరచుకోవాలి అని వారికి మార్గదర్శకులుగా ఉంటారు. కతోలిక విద్యా బోధకులు, నాయకులు శ్రీసభ అధికారుల ఆదేశాల మేరకు క్రీస్తు యొక్క మూడు ముఖ్య పరిచర్యలలో పాల్గొంటారు. అవి ఏమనగా : 1) శ్రీసభ సిద్ధాంతాలను బోధించడం 2)

నవ సమాజ నిర్మాణానికి కృషిచేయడం 3) ఇతరులకు సేవ చేయడం.

ఈ మూడు పరిచర్యలను పిల్లలకు మరియు యువతీ యువకులకు విలువలతో కూడిన విద్యను అందించటానికి శ్రీసభ ఆయుధాలుగా భావించవచ్చు.

పాఠశాలల్లో కతోలిక విశ్వాసంతో పనిచేయుచున్న విద్యా నాయకుడు తన ఆధ్యాత్మిక ప్రేరణ ద్వారా పాఠశాలల్లో జరుగు విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలను స్థానికంగా ఉన్న విచారణతో, అదే విధంగా సమాజంలో కూడా అనుసంధానం చేయగలడు. ఇలాంటి ఆధ్యాత్మిక ప్రేరణ, చింతన వివిధ రకాలుగా సువార్త ప్రకటీకరణకు దారితీస్తుంది లేదా ఉపయోగపడుతుంది.

**పాఠశాలల్లో విశ్వాస సాక్షులుగా సామాన్య క్రైస్తవులు (1982):**

ఒక చిన్న సమాజంగా ఏర్పాటు చేయబడ్డ పాఠశాల క్రైస్తవ విద్యా బోధకుడిని కేవలం విద్యార్థినీ, విద్యార్థులతోనే కాక, ఒక విశాలమైన ప్రపంచములోనికి ఆహ్వానిస్తుంది. పాఠశాల యాజమాన్యంతో, తనతోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులతో, పిల్లల తల్లిదండ్రులతో ఈ పాఠశాలలో అనేక శాఖలలో పనిచేసే వారితో, ఇంకా అనేక మందికి తనని పరిచయం చేస్తుంది. క్రైస్తవ విద్యా బోధకుడు వీరందరికి స్థానికంగానున్న విచారణ ప్రజలకు, పాఠశాల సంప్రదింపులకు వచ్చు ప్రతి విద్యా మరియు సాంస్కృతిక సంస్థలకు, తనను కలిసే ప్రతి ఒక్కరికి ఒక ఆధ్యాత్మిక ప్రేరణగా నిలవాలి. తాను జీవిస్తున్న సమాజంలో తన చుట్టూ వున్న వారికి తన సాక్షీభూత జీవితం ద్వారా ఏదోరకంగా ప్రభావితం చేయగలగాలి. ఈ విధంగా తన సాక్షీభూత జీవితం ద్వారా ఆధ్యాత్మిక ప్రేరణగా నిలిచిననాడు, క్రైస్తవ విద్యాబోధకుడు అనేక పద్ధతుల ద్వారా తన మాటల ద్వారా, చేతల ద్వారా, జీవితం ద్వారా, సువార్తను బోధించిన వాడగును. కతోలిక పాఠశాలలో పనిచేసే క్రైస్తవ విద్యా బోధకులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా వ్యక్తపరచటానికి మరియు వారు క్రీస్తు ప్రభువు యొక్క సాక్షులమని తెలియజేయడానికి, తమకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకుని, దివ్య సంస్కారములయందు మరియు మతపరమైన ఎటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమములందైన ఎంతో ఉత్సాహంగా పాల్గొనాలి. అలాంటప్పుడే, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొనటానికి సుముఖత చూపుతారు. ఎందుకంటే, చెప్పినది వినటం కంటే, చూసినది చేయడం చాలా సులువైన పని. ఈ కాలంలో ఎంతోమంది క్రైస్తవ విశ్వాసులే ఆధ్యాత్మిక చింతన లేక, దైవభీతిని వీడి దివ్య సంస్కారాలను స్వీకరించుట లేదు. ఇలాంటి లోకపోకడల మధ్య విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి ఆధ్యాత్మిక చింతనతో దేవుడికి సాక్షులుగా, నలుగురికి ఆదర్శ ప్రాయులుగా ఉండేవారిని అనుసరిస్తానుటలో అతిశయోక్తి లేదుకదా!

**సామాన్య క్రైస్తవులు : దేవుని ద్రాక్షతోటలో సహఉద్యోగులు:**

ఈరోజుల్లో అనేక విచారణలలో, పాఠశాలల్లో, మేత్రాసనానికి సంబంధించిన వివిధ ఆఫీసుల్లో, శ్రీసభలోని వైవిధ్యమైన శాఖలలో కేవలం గురువులు, మఠకన్యలు మాత్రమేకాక, అనేకమంది సామాన్య క్రైస్తవులు కూడా పనిచేస్తున్నారు. గురుత్వం ప్రతి జీవితంతో సంబంధం లేకుండా జ్ఞానస్నానం, భద్రమైన అభ్యంగం అను దేవ ద్రవ్యానుమానాలలో క్రైస్తవులుగా వారి మూలాలను దృఢపరచుకుంటూ, వైవిధ్య భరితమైన పనులను చేస్తూ శ్రీసభ అభివృద్ధికై దోహదపడుతున్నారు.

"శ్రీసభ సామాన్య పరిచారకులు" (Lay ecclesial Ministers) అనునది చాలా సర్వసాధారణంగా ఉపయోగించే పదం. ఇది సామాన్య క్రైస్తవులు శ్రీసభనందు అనేక వైవిధ్య భరిత ఆఫీసులందు చేయుచున్న పనులను వివరించటానికి ఉపయోగిస్తారు. ఉదాహరణకి, విచారణలో విచారణ గురువుకి, సహాయకులుగా ఉండేవారిని, ఉపదేశులను, యూత్ మినిస్ట్రీ లీడర్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ప్రార్థనలను నడిపేవారిని, పాటల బృందం నడిపేవారిని మొదలగు వారిని గురించి, వారి పరిచర్య గురించి మాట్లాడేటప్పుడు పై విధంగా సంబోధిస్తారు.

(ఇంకా వుంది)



# దోమినిక్ సావియో యౌవ్వన జీవితం

## ఫ్రాన్సిస్ ది సేల్స్‌గారి ఆరెటరీలోని విద్యార్థి

### ధారావాహిక - 9

"డాన్‌బోస్కోగారు స్వయంగా రచించిన పునీత దోమినిక్ సావియోగారి సంక్షిప్త జీవిత చరిత్ర"

అనువాదం : డి. మనోహర్, తెలుగు పండిట్, చందూరు

**(గత సంచిక తరువాయి)**

**ఆత్మల రక్షణలో అతనికున్న తృష్ణ :**

దోమినిక్ మొదటి సలహా తనకు సహాయపడమని అడిగినది పునీతుడగుటకు, అనగా దేవుని కొరకు ఆత్మలను సంపాదించుట అంతకంటే పవిత్రమైన పనిలేదు, కాబట్టి యేసు ప్రభువు కూడా తన చివరి రక్తపు బొట్టు వరకు చిందించినది ఆత్మ రక్షణకొరకే. ఈ విషయమే అతని మనసులో గాఢంగా నెలకొన్నది. నాతోటివారి ఆత్మలన్నిటిని దేవుని కొరకు నేను సంపాదించగలిగితే నేనింతే సంతోషిస్తాను గదా! అని తలంచేవాడు. అతడు తనకు లభించిన ఏ అవకాశాన్ని జారవిడుచుకోలేదు. తన మిత్రులకు మంచి సలహా నివ్వడంలోగాని, వారి పనులను గుర్తుచేయడంలోగాని, దేవుని చట్టానికి విధేయులగుట విషయంలోగాని, లోపము కన్పించిన సందర్భంలో వారికి చక్కని సలహాలనిచ్చాడు.

దోమినిక్‌ని నిజంగా వణికించిన విషయమేమంటే దైవదూషణ. దైవనామాన్ని వ్యర్థంగా పలకడం. దారిలో వెళ్ళేటప్పుడు ఇటువంటి సంఘటనలు కనిపించినపుడు విచారంతో తలవంచుకొని పరిహారంగా యేసుక్రీస్తు స్తుతింపబడునుగాక అనేవాడు. ఒకరోజు వారు పట్టణం గుండా నడుచుచున్నప్పుడు తన తోటివానికి దోమినిక్ తనటోపి తీసి, తనలో తాను గొణుగుచున్నట్లు కన్పించాడు. నీవు ఏమి చెప్పుచున్నావు. ఏమి చేస్తున్నావు అని అడిగాడు. బండివాడు ఊతపదాలు పల్కుతూ ఎలా శపథం చేస్తున్నాడో నేను వినలేదా? అని అడిగాడు. నేనేదైనా మంచి చేయగలిగితే నేనితనితో మాట్లాడేవాడిని కాని అతడు కోపములో ఉన్నాడు. నేను వెళితే అది మరింత ప్రమాదంగా మారుతుంది. కనుక, నా టోపిని తొలగించి, పరిహారంగా యేసుక్రీస్తు స్తుతింప బడునుగాక! అంటున్నాను అన్నాడు. దోమినిక్ యొక్క సహచరుడు ఈ విషయాన్ని విని ఎంతో మార్పుచెందాడు, చలించి పోయాడు. అప్పటి నుండి ఆ విషయాలు ఇతరులకు చెప్పి మంచిని ప్రేరేపించకుండా ఉండలేదు.

ఒకరోజు బడినుండి తిరిగి వచ్చుచున్నప్పుడు ఒక పెద్ద మనిషి భయంకరంగా దైవదూషణ చేయడం విన్నాడు. అది విని వణికిపోతూ ఒక చిన్న ప్రార్థన చెప్పాడు. అప్పుడు అనుకోని విధంగా ఆ మనిషి దగ్గరకు వెళ్ళి ఎంతో వినయంగా, గౌరవప్రదంగా అతడిని "ఫ్రాన్సిస్ ది సేల్స్‌గారి ఆరేటరీకి దారేది అని అడిగాడు. ఆ వ్యక్తి ఈ బాలుడి చక్కని ప్రవర్తనకు ఆశ్చర్యపడి చాలా మర్యాదగా నాకు తెలియదు బాబూ అన్నాడు. అలాగే అన్నాడు దోమినిక్. అలా ఐతే వేరొక సహాయము చేయగలరా! అని అడిగాడు. 'తప్పకుండా' 'ఏమిటది', అని అడిగాడు. ఆ మనిషి చెవి దగ్గరగా వెళ్ళి చెవిలో చెప్పాడు.

నీవు కోపములో ఉన్నప్పుడు దేవదూషణకంటే, దేవుడుకి, యింకా ఏమైనా చెప్పాలనుకుంటున్నావా? ఆ వ్యక్తి ఆ మాటలకి ఆశ్చర్యపడి ఆ బాలుడిని అభినందించి యిలా

అన్నాడు. నీవు మంచిగా చెప్పావు, నాకు చెడ్డ మాటలు మాట్లాడే అలవాటుంది. ఇక మీదట ఆ అలవాటును మానుకుంటాను. మరోమారు తొమ్మిది సంవత్సరముల ప్రాయమువారు ఇద్దరు పోట్లాడుకుంటున్నారు. ఆ సమయములో యేసు పేరుతో ఎదుటివాడిని శపించాడు. అది న్యాయమనిపించినా, దైవనామం వ్యర్థంగా పలికినందుకు ఆగ్రహించినా, తనను తాను నిగ్రహించుకొని వారిద్దరిని విడదీసి, వారి మధ్య సమాధానము ఏర్పడునట్లు చూశాడు. ప్రమాణంచేసిన విద్యార్థితో "నాతోరా! నేను యివ్వడానికి నా దగ్గర ఒకటున్నది అన్నాడు. ఆ బాలుడు అంగీకరించాడు. అతని యొక్క చక్కని విధానానికి దోమినిక్ అతడిని గుడికి తీసకెళ్ళి పీఠం ముందు మోకరించమని చెప్పి అతని ప్రక్కనేయుండి 'యేసుకు క్షమాపణ చెప్పు, అతని నామాన్ని వ్యర్థంగా పలికినందుకు' యిలా అన్నాడు. ప్రాయశ్చిత్తముగా నేను పలికినట్లు యిలా చెప్పు అన్నాడు. 'యేసు క్రీస్తు స్తుతింపబడును గాక! అతని పవిత్ర నామము ఎల్లప్పుడు స్తుతింపబడునుగాక!'

పునీతులుగా నున్నవారి జీవితాలలో దోమినిక్ యొక్క ప్రాధాన్యత ఆత్మల రక్షణ సాధనగా సాగినదని చెప్పవచ్చు. సేవా జీవితంలోని వారి రక్షణ కార్యముకొరకు చాలా భరించుచున్నారు. వారికి సాయపడుటకు తన దగ్గర ధనములేదు. కాని వారి కొరకు ప్రతిరోజు ప్రార్థించేవాడు. సత్ప్రసాద నాధునితో వారానికి ఒకసారి తప్పక వారి సేవలను దీవించమని వారికోసం ప్రత్యేకంగా ప్రార్థించేవాడు.

చాలాసార్లు నేను అతని మాటలలో విన్నాను. ఇంగ్లండ్‌లోని ఎన్నో ఆత్మలు మన సహాయముకొరకు ఎదురు చూస్తున్నాయి. నేను బలంకల్గి మంచితనం కల్గియున్నట్లయితే వెంటనే అక్కడకు వెళ్ళి ప్రసంగించుట ద్వారా సుమాతృక ద్వారా వారిని యేసు కొరకు జయించేవాడిని అనేవాడు.

చిన్న పిల్లలు దేవుని తెలుసుకొనుటకు, అతనిని ప్రేమించుటకు ఎంత తక్కువగా వారికి సహాయము అందుతున్నదో తెలిసి అది చాలా దుస్థితి అని పేర్కొన్నాడు. నేను సెమినరీ అయిన వెంటనే 'మొండోనియా' వెళ్ళి అక్కడ వున్న పిల్లలందరిని ఒకచోట చేర్చి వారికి సత్యోపదేశమునేర్పి, వారికి కథలు చెప్పి, వారిని పునీతులుగా మారేలా ప్రోత్సహిస్తాను. ఎంతోమంది యువకులు ప్రోత్సాహము, సలహాలు లేక తమ ఆత్మలను కోల్పోతున్నారు. ఆరేటరీలో ఉన్నప్పుడు ఇవి అతడి మాటలేకాదు. వ్యక్తిగతంగాను, ప్రత్యేకంగాను, వారికి ఏ వేళలోనైనాసరే కావలసి వచ్చిన సంతోషంతో, తన విరామ సమయాన్ని ఈ ఉద్దేశం కొరకు వినియోగించేవాడు. అతడు వారితో ఆత్మీయ విషయాలు మాట్లాడటానికి వారు ఆ విషయాలు అర్థం చేసుకునేలా చేయడానికి చాలా సంతోషించేవాడు. వారి ఆత్మలు రక్షింపబడాలని భావించేవాడు.

ఒకరోజు తెలివి తక్కువ తోటి విద్యార్థి దోమినిక్‌ని ఆటపట్టించడానికి విరామ కాలంలో ఒక ప్రత్యేక గుంపునకు కథ చెప్పుతూ మీరెందుకు ఆ విషయాలకు బాధపడుతున్నారు అని అడిగారు. అందుకు దోమినిక్, ఎందుకు బాధపడు తున్నానంటే మనమందరము సోదరులము. మనము పరస్పరము సహాయము చేసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా మన ఆత్మల రక్షణ గూర్చి యోచించాలి. అది యేసు రక్తమంత విలువైనది. దేవుడే మనలను ఈ విషయమై జాగ్రత్త పడమని అడిగారు. నేను ఒక ఆత్మను రక్షించగలిగితే నా ఆత్మను నేను కాపాడుకున్నవాడినౌతాను.

ఈ విధమైన శ్రద్ధ ఏదో ఒక సమయమునకు చెందినది మాత్రమే కాదు. సెలవు దినములందు తన యింటి యందు తన మంచి పనులు కొనసాగించేవాడు. ఏవైనా చిన్న బహుమతులు తనకు యిచ్చినా, తాను గెలిచినా, తన చదువు సమయములో పొందిన వాటిని భద్రముగా దాచి, వాటిని సెలవులందు బహూకరించడానికి ఉపయోగించే వాడు. తాను ఇంటికి వెళ్ళే ముందు పెద్దలను దర్శించేవాడు. ఎందుకంటే తనతోటివారిని సంతోషింప చేయడానికి ఏమైనా పెద్దలు యిస్తారేమోనని అడగడానికి వెళ్ళేవాడు. ఇంటికి వెళ్ళగానే చాలామంది బాలురను తనతోటి వారిని కలిసేవాడు. వారుకూడా అతనితోపాటు ఉండటానికి యిష్టపడేవారు. తన దగ్గరున్న చిన్న బహుమతులను సరియైన సమయంలో సత్యోపదేశ ప్రశ్నలడిగి జవాబు చెప్పినపుడు

వారిని ప్రోత్సహించడానికి వారి బాధ్యతలు సరిగా నిర్వహించడానికి వాటిని ఇచ్చేవాడు. వాటి ప్రాబల్యంతో వారిని ఆకర్షించి, తనతో పూజకు వెళ్ళుటకు, ఆదివారములో వేదసత్యములు నేర్చుకొనుటకు మిగిలిన పవిత్ర కార్యములు నెరవేర్చుటకు వారిని తీసుకు వెళ్ళెడివాడు.

తన నడవడిని నేను ఖచ్చితముగా చెప్పగలను. తన స్నేహితులలో ఎవరితోనైనా కొద్ది సమయముగాని, చాలా సమయము గడిపేవాడు. వారితో మీరు సిలువ గుర్తు మంచిగావేస్తే మీకు చక్కని స్వరూపము యిస్తాను. అంతేకాదు గురువు చేత, ఒక మంచి చిన్న పుస్తకములు ఇచ్చేలా సిఫార్సు చేస్తాను, కాని దానిని మంచిగా చేయాలి. మాటలు చెబుతూ కుడిచేయి నుదిటిపై పెట్టి, తర్వాత మీ గుండెపై పెట్టి తర్వాత ఎడమ తర్వాత కుడి భుజంపై క్రమముగా పెట్టి ముగించే ముందు మీ రెండు చేతులు జోడించి ఆమెన్ అని చెప్పాలి అనేవాడు. సిలువ గుర్తు మంచిగా చేయడం చాలా యిష్టం. అతడు అలా ఇతరుల ముందు సిలువ గుర్తు వేయడానికి సిగ్గుపడేవాడు కాదు. ఎందుకంటే ఇతరులు కూడా అలా చేయాలని వారిని ప్రోత్సహించడానికే.

అలా చేయడమేగాక, తన యింటి దగ్గరున్న ఇద్దరు చిన్న పిల్లలను కూడా తనతో గుడికి తీసుకువెళ్ళేవాడు. అతని యొక్క ప్రత్యేక శిక్షణలో వారికి సత్యోపదేశము రాయడం, చదవడం, నేర్పడం చేసేవాడు. వారితోకలసి ఉదయకాల, రాత్రికాల ప్రార్థనలు చేసేవాడు. వారిని గుడికి తీసుకువెళ్ళేవాడు. తీర్థ జలముతో తమను తాము ఎలా ఆశీర్వదించుకోవాలో, అక్కడ ఉన్నంత వరకు ఎలా ప్రవర్తించాలో తెలియజేసేవాడు. తన సమయాన్ని న్యాయంగా వినియోగిస్తూ, విరామసమయాన్ని లేదా కాలక్షేప సమయాన్ని ఇతరులకు సహాయపడుతూ, మాట ద్వారా, లేదా క్రియల ద్వారా చేయదగిన అన్ని విధాలుగా చేసేవాడు. అతడు ప్రతిరోజు దివ్యసత్ప్రసాదమును సందర్శించి ఆనందించేవాడు. తనతోపాటు వేరేవారిని తీసుకొనివచ్చేవాడు. అట్టి సందర్భాలలో ఏ అవకాశాన్ని మాటద్వారాగాని, క్రియ ద్వారాగాని సహాయపడుటకు ఆత్మకు మంచి చేయడానికి సమయాన్ని జారవిడుచుకోలేదు. (11వ అధ్యాం ముగిసింది)

## డాన్‌బోస్కో పూర్వ విద్యార్థుల సమావేశము, గుంటూరు

### 15-08-2019 గురువారం

135 ప్రపంచ దేశాలకుపైగా అన్ని స్థాయిలలో పలు రంగాలలో విశేష సేవలందిస్తున్న డాన్‌బోస్కో సంస్థలో పూర్వ విద్యార్థిగాచేరి, మీ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని మా ఆశ, ఆకాంక్ష. కావున గుంటూరు డాన్‌బోస్కో బోర్డింగ్ **పూర్వ విద్యార్థుల సమావేశం** (Past Pupils Meet) **ఆగష్టు 15న** జరుగనున్నదని తెలియజేస్తూ ఆనందంగా ఆహ్వానిస్తున్నాము.

ఈ గుంటూరు - డాన్‌బోస్కో సంస్థ **నూతన డెలిగేట్ అయిన** **గురుశ్రీ గువ్వల బాలరాజుగారు** సమావేశమునకు వచ్చిన సభ్యులందరికి స్వాగతం పలుకుతూ, ప్రోత్సాహక సందేశాలు ఇస్తూ, ఆధ్యాత్మికంగా, లౌకికంగా ఈ బృందం ఇంకా బాగా బలపడే విధానాలను తెలియజేయనున్నారు.

### ఆగష్టు 15 నిర్వహణ కార్యక్రమము

ఉ॥ 10.00 గం.లకు అందరు డాన్‌బోస్కో ప్రెస్ హాలులో సమావేశం; ఉ॥ 10.00-10.30 గం.లకు పేరు నమోదు మరియు ఉ॥ 10.30-10.45 గం.లకు ఆహ్వాన పరిచయ పలుకులు అనంతరం **నూతన కార్యవర్గమును ఎన్నుకొనుట జరుగును.** అందరు తప్పక రావలయును.

**ఫా. జి. బాలరాజు** డెలిగేట్; **సి.హెచ్. తామస్,** ప్రెసిడెంట్; **యం. కోటేశ్వరరావు,** సెక్రటరీ

### ఆణిముత్యాలు

- గొప్ప ఆలోచనలు హృదయంలోనుండి వస్తే, గొప్ప మాటలు గొప్ప ఆలోచనలనుండి పుడతాయి - అబాగయిన్ ఆడమ్
- ఒక పనికిమాలిన రాయి బంగారు గిన్నెను పగులగొట్టినంత మాత్రాన రాయి విలువ పెరుగదు, బంగారం విలువ తరగదు - సాడీ
- ఉప్పునీటిలో ఉప్పు కంటికి కన్పించదు, నాలుకమీద వేసుకొంటేనే ఆసంగతి తెలుసుకోగలం, అలాగే అంతటా నిండి ఉన్న ఆత్మను అనుభవం ద్వారా మాత్రమే తెలుసుకోగలం - రమణమహర్షి
- మానవ కార్యకలాపాలలో జరిగే పెద్ద మార్పులన్నీ, రాజీద్వారా జరిగినవే - సిడ్నీ స్మిత్



# సహాయమాత ద్వారా జరిగిన అద్భుతాలకు సాక్ష్యాలు

## నాకు క్యాట్ సీటు వచ్చినది

**నా పేరు గరికపాటి రాజ్‌కుమార్.** నేను యం.బి.ఏ. చదవటానికి క్యాట్ పరీక్షవ్రాసి సీటు కొరకు ఎదురుచూశాను. ఫలితాలలో నాకు 97% వచ్చింది కానీ ఓ.సి. స్టూడెంట్స్‌కి 98% పైన రావాలి. అయినా దేవునిమీద భారంవేసి ప్రతిరోజు 3 గం.ల ప్రార్థనలో ప్రార్థించాను. ప్రార్థనా బృందం కూడా నా కొరకు ప్రార్థించారు. అద్భుతరీతిగా నాకు మంచి ఐ.ఐ.యం. ఉదయపూర్‌లో సీటు వచ్చినది. దేవుడు చేసిన ఈ అద్భుతానికి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచున్నాను. ఈ అవకాశం యిచ్చి ప్రార్థనచేసిన ఫాదర్‌గారికి, వారి సిబ్బందికి మా కుటుంబం తరుపున హృదయపూర్వక వందనములు.

## ఉద్యోగం వచ్చింది

**నా పేరు పూదోట స్వరాజ్య ప్రసాద్.** నేను ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాను. 2015వ సం॥ నేను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో మెయిన్‌టెనెన్స్ విషయంలో చిన్న గొడవ కారణంగా నాపై కేసుపెట్టినారు. తదనంతరం కోర్టుకు హాజరు కాకుండ హైకోర్టునుండి స్టే తెచ్చుకున్నాను. 2017 వ సం॥ నాకు ప్రమోషన్ రావలసి ఉండగా దాన్ని ఆపుటకు నాపై ఉన్న కేసును తప్పుదోవ పట్టించి డిపార్ట్‌మెంట్‌ను తప్పుడు ఫిర్యాదుతో ప్రక్కదోవ పటించి నన్ను సస్పెండ్ చేయించినారు. నేను విద్యాశాఖాధికారులను అనేకసార్లు కలసి విన్నవించినా ఫలితము లేదు. ఇక మానవులవల్ల ప్రయోజనం లేదని దేవుణ్ణి ముఖ్యంగా దేవమాతను పునీత అంతోనివారిని వేడుకొన్నాను. నాకోసం అనేకమంది దేవునికి మొరపెట్టివున్నారు. మే 1న నా కుటుంబాన్ని దేవమాతకు సమర్పించి అమ్మా ఇప్పటికైనా నా ఉద్యోగ సమస్యను తీర్చమని ప్రతిరోజు జపమాల ద్వారా తల్లి మరియమాతను వేడుకున్నాము. 18 నెలల నిరీక్షణ ఫలించి మే 24న నేను తిరిగి నా జాబులో చేరినాను. ఇంతటి గొప్ప అద్భుతం చేసిన మరియ తల్లికి కృతజ్ఞతలు. మరియు నా కోసం ప్రార్థించిన వారందరికి ధన్యవాదములు. ఈ సాక్ష్యం ద్వారా దేవుని నామాన్ని ఘనపరుస్తున్నాను. ఇంకా కష్టాలలో ఉన్న వారికి ఆ తల్లినివేడుకోమని ప్రార్థిస్తున్నాను.

## ఆపరేషన్ విజయవంతం

**నా పేరు మైఖల్. మాది గుంటూరు.** నాకు ఫిబ్రవరి నెలలో హార్ట్ ఎటాక్ వచ్చింది. ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్‌లో చేర్పించారు. వెంటనే ఆపరేషన్ చేయాలి అందుకు 2 లక్షలు అవుతుంది అని డాక్టర్స్ చెప్పారు. కాని ఆ సమయానికి మా వద్ద అంత డబ్బులేదు. మేము వెంటనే సహాయమాతను ప్రార్థించాము. అమ్మా సహాయమాతా మీరే ఈ విషయంలో మాకు సహాయం చేయాలి, మీకు సాక్ష్యం చెప్పుకుంటామని విశ్వాసంతో వేడుకున్నాము. అద్భుత రీతిలో ఆపరేషన్ సమయానికి డబ్బు అందినది. ఆపరేషన్‌కూడా విజయవంతంగా జరిగినది. ఈ అద్భుతానికి మేము సహాయమాతకు జీవితాంతము ఋణపడివుంటాము. ఆ దేవాది దేవునికి వేలాది కృతజ్ఞతలు.

**మీ ప్రార్థనా అవసరతలు మాకు తెలియపరచండి**
**సహాయమాత ప్రార్థనా బృందం మీ నిమిత్తం ప్రార్థించెదరు.**

| | |
|---|---|
| శ్రీ బాలశౌరయ్య పి.ల్. | : 9700627134 |
| శౌరిరాజు డి. | : 9492464360 |
| అంతోని స్వామి జి. | : 9160006062 |
| శ్రీమతి ఇన్యాశమ్మ బి. | : 8143336190 |
| శ్రీమతి సుశీల కె. | : 9492709685 |
| శ్రీమతి పి. లిల్లీమేరి | : 9440170835 |

sahayamathachurchgnt@gmail.com

మా చిరునామా :

**సహాయమాత పుణ్యక్షేత్రం ప్రార్థనా బృందం**
డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్, చంద్రమౌళినగర్,
రింగ్‌రోడ్, గుంటూరు - 522 007



# ధన కాంక్ష



శ్రీమతి పి. లిల్లీమేరి, టీచర్
గుంటూరు, ఫోన్ : + 91 9440170835

ప్రస్తుత కాలంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తుంటే మనుషుల మధ్య అంతగా ప్రేమ, ఆప్యాయతలు, బంధుత్వాలు కూడా లేవని స్పష్టంగా చెప్పగలము. కారణం ధనకాంక్ష. 1తిమో 6:10లో ధనకాంక్ష సకల అనర్థాలకు మూలము అని చెప్పబడింది. కొంతమంది అట్టి విపరీత ధనకాంక్షచేత తమ విశ్వాసము నుండి తొలగిపోయి అనేక కష్టములపాలైరి అని చెప్పబడింది. “ధనమేవ యిదం జగత్తు” అనే నానుడి ప్రకారం జగమంతా ధనముతోనే మునిగివుంది అనుకుంటున్నాము. కాని ఒక సత్యమును గమనించవలెను. కేవలము ధనమున్నంత మాత్రమున అన్ని మన ముందుటాయని కోవడం పొరపాటు. ధనంతో శాంతి, సమాధానాన్ని సంతోషాలను కొనలేము. తాత్కాలికంగా యివ్వగలిగినది మాత్రమే లభిస్తుందిగాని శాశ్వతమైన సుఖసంతోషాలను కోల్పోతాము.

ధన వ్యామోహంవల్ల ఈనాడు కుటుంబాలలో సఖ్యత, సంతోషము, సమాధానమునకు దూరమై అనారోగ్యము పాలైనా సరే హృదయాలు మారడంలేదు. సకల అనర్థాలకు మూలము ధనకాంక్షయే. ధన కాంక్ష అంటే ఏమిటి? ఎన్ని విధాలుగా దీని ప్రభావం వల్ల మనుషులు నష్టపోతున్నారు? శాశ్వత జీవమైన పరలోక నిత్య నివాసాన్ని, దైవరాజ్య అనుభవమును ఏవిధంగా కోల్పోవు చున్నారో ధ్యానించుదాం.

ప్రభువు ధనం కల్గియుండుట పాపమని చెప్పడం లేదు. నోవా ధనవంతుడే, అబ్రహాము ధనవంతుడే, సొలొమోను రాజు ధనికుడే, కాని వారెవ్వరూ అన్యులకు చెందవలసిన దానిని అక్రమంగా అన్యాయంగా పొందలేదు గాని న్యాయముగా కష్టపడి ప్రభువుపట్ల భయభక్తులు కలిగి యుండుట ద్వారా ఆశీర్వదింపబడినారు. అట్లే ద్వితీ. 7:13-15లో అతని దీవెననందుకొని మీరు తామరతంపరగా వృద్ధి చెందుదురు. అతని ఆశీర్వాదమువలన మీ పొలము నుండి ధాన్యము, ద్రాక్షా సారాయము, ఒలీవు నూనె సమృద్ధిగా లభించును. మీ మందలు పెంపుచెందును. ఈ భాగ్యములన్నియు మీకు సిద్ధించును. లోకములోని జాతులన్నింటికంటె మీరు ధన్యాత్ములగుదురు. మీ ప్రజలలోను, మందలలోను సంతానంలేకుండా ఉండరు. ప్రభువు మిమ్ము సకల రోగములనుండి కాపాడును. ఉత్పాతము లేవియో మీకు సోకజాలవు అంటున్నారు. కనుకనే మన కష్టార్జితమును అనుభవించాలేగాని, యితరులను మోసగించి అక్రమ సంపాదనతో, అన్యాయపు సొమ్ముతో, లంచాలు, అవినీతి ద్వారా ధన సంపాదన చేసినను ఆ డబ్బు అన్యాయార్జితము. గనుకనే అది నిరుపయోగమై, అన్యులపాలౌతుంది. కొందరు లోభితనంతో యితరులకు పెట్టక, తాము అనుభవించకపోవుటచే అన్యుల పాలు అవుతుంది. సిరా. 14:3-11 లో లోభితనం గూర్చి వివరించబడినది. అలాగే మలాకి 3:8-12లో కూడ దేవునికి ఇవ్వవలసిన 10 వ వంతు యివ్వకుండా ప్రభువును

మోసగిస్తున్నారు. కనుకనే మీ పొలాలలో పంటలు, క్రిములు తినివేస్తున్నాయని చెప్పున్నారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన న్యాయమైన పన్నులు చెల్లించకుండుట, కరెంట్ బిల్లులు మొదలగు వానిద్వారా మోసగించుట కూడా ధనకాంక్షే.

పరిశుద్ధ గ్రంథంలో ధనకాంక్షతో నష్టపోయినవారిని పరిశీలించుదాం. 1రాజు 21:1-23లో నాబోతుకు చెందిన ద్రాక్షతోట కోసం అహాబురాజు ఆశించి, తన భార్య ద్వారా అతనిని చంపించి ఆక్రమించుట ద్వారా ప్రభువు ప్రవక్తను పంపి వారి కుటుంబంపై శాపమును పంపుట ద్వారా భయంకరమైన మరణానికి ఆమె గురైనట్లు గమనించగలము. 2రాజు 5:20-27లో ఎలీషా ప్రవక్త దగ్గరే శిష్యుడుగా ఉన్న గేహాజీ తన ధన కాంక్షవల్ల ప్రవక్త తిరస్కరించిన ధనం కోసం నామానును వెంబడించి, ఆ ధనాన్ని తెచ్చి యింట దాచుకొని ఆ సిరియా సైన్యాధిపతిని విడిచిన కుష్టు రోగంను పొందాడు. అట్లే 20 వెండి కాసులకోసం తమ రక్తం పంచుకొని పుట్టిన సోదరుని యిష్మాయేలీయులకు అమ్మి తమ కుటుంబ దీవెనలను యాకోబు కుమారులు కోల్పోయారు, కరువుపాలైనారు. యింకను 30 వెండి కాసుల కోసం యూదా యిస్కారియోతు లోక రక్షకుడైన యేసు ప్రభువునే యూదులకు అమ్మి, తన ప్రాణాన్నే తీసుకొన్నాడు. అన్యాయపు సొమ్ము పాము వంటిది. అది వాకిటనే పొంచి ఉండి కాటు వేస్తుంది.

కనుక మనకు సంపదలు పెరిగినపుడు ఒక్క విషయం తప్పక జ్ఞాపకముంచు కోవలయును. అది ప్రభువు నిన్ను నమ్మి నీ చేతికిచ్చింది అవసరములో వున్న నీ తోటి సోదరులతో కనీసము 10వ వంతు పంచుకుంటే, తద్వారా నీ సంపదలు పరలోకంలో కూడ బెట్టుకొనినవాడవగుదువు. అట్లే పొలములో పనిచేసినవాని కూలి బిగపట్టవద్దు, వెంటనే చెల్లించమని ఇబ్బంది పెట్టవద్దు అని యాకోబు 5:4లో చెప్పబడింది. యిట్టి అన్యాయపు సంపాదన వల్లనే కొన్ని కుటుంబాలలో దీర్ఘ వ్యాధులు, అశాంతి, కష్టాలు, సమస్యలు ఉంటుంటాయి. కనుకనే సామె 19:17లో, పేదలను ఆదుకొన్నచో ప్రభువునకు అప్పిచ్చినట్లే. ఆ అప్పును అతడు తప్పకతీర్చును అంటున్నారు. అట్లే సిరా. 3:30-31లో "జలములు మంటను చల్లార్చును. దాన ధర్మములు పాపములకు ప్రాయశ్చిత్తము చేయును. పరులకు ఉపకారము చేయువాడు తన భావి జీవితమును భద్రము చేసికొనినట్లే, కష్టములు వచ్చినపుడు అతనికి సాయము లభించును" అంటున్నారు. కొందరు ఎంత సంపాదించినా ఎప్పుడూ కొరతే. ఏమీ మిగలదు. అనారోగ్యాలు, అప్పులు, ఆర్థిక యిబ్బందులతో సతమతమవుతూ ఉంటారు. అట్లే తమకు మరల తిరిగి సాయము చేయగలరనే ఉద్దేశ్యముతో ఎవరికి సాయపడవద్దు. తిరిగి మరల యివ్వలేని వారికి మనం చేసే సహాయము పరలోక నిధిగా ఉంటుంది. మన ఆపదలో ఆదుకోగలదు. కనుక అశాశ్వతమైన ధనం కోసం బంధుత్వాలు, ఆప్యాయతలు దూరంచేసుకొంటే అశాంతియే మిగులుతుంది. అలాగే ధనకాంక్ష నుండి వైదొలగుదాం. మానవ జీవితము సిరిసంపదల సమృద్ధిలో లేదు కాని మానవత్వం, దైవ ప్రేమ, దైవ భయము, భక్తి కలిగి తోటి వారిపట్ల సహృదయంతో ప్రవర్తిస్తూ, తనకున్న దానిని యితరులతో పంచుకొంటూ సత్సంబంధములను పెంపొందించుకొనుట ద్వారా దైవాజ్ఞలు పాటించిన వారవౌతాము. దేవుని ఆశీర్వాదములు పొందగలము. ◆

## మరియమాత మోక్షారోపణ మహోత్సవం

**కొండవీటి అంతయ్య, సత్తెనపల్లి**

సీ॥ ఆగస్టు పదిహేను అతిపర్వమై యొప్పు
పరలోకమేగెను మరియమాత !
సన్మనస్కుల వెంట సశరీరురాలుగా
కన్యక చేరెను కన్న సుతుని !
రక్షకుడే వచ్చి మోక్ష ద్వారములోన
స్వాగతం పలుకగా స్వయముగాను
ఇలలోన తల్లికి కలిగిన వేదన
మటుమాయమైపోయె చిటికెలోన !

ఆ.వె. తల్లి మోము చిమ్మె తారల వెలుగులు
దేవదూత గణము సేవ చేయ
అమ్మ! మర్చిపోక మమ్ముల దీవించు
మోక్షరాజ్ఞివైన ఈ క్షణాన !!

# ధన్య సుందరి
# మా మంచి తల్లి మరియమాత

33



మద్దినేని ప్రసాద్, మాచర్ల
సెల్ : +91 9441502415



(గత సంచిక తరువాయి)

"నేను దేవుని దాసురాలను యని
తండ్రి దేవుని పట్ల చాటిన విధేయత ద్వారా
వాగ్దత్తము యొక్క మందసమై
దైవ కుమారునికి జన్మనిచ్చిన ధన్యత,
క్రీస్తు శిలువ యాత్ర వెంట దీనతయై నడచి
పవిత్ర బలిపీఠమై నిలచిన వినమ్రత ద్వారా
పరిపూర్ణ దివ్యత్వమును అందుకొని
పవిత్రాత్మ సర్వేశ్వరునితో కలసి శ్రీసభ అనబడు
క్రీస్తు దివ్య దేహమునకు ఆధ్యాత్మిక జన్మనిచ్చెను
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

ధన్యతను క్రీస్తుకు మాతృమూర్తిని చేసిన ఆత్మ దేవుడు
తిరుసభకు సైతము ఆ తల్లిని
ఆధ్యాత్మికముగ అమ్మను చేసెను.
ఉత్థాన దివ్య సుందరుని దివ్య దేహమైన
విశ్వ క్రైస్తవ సమాజమునకు శిరస్సు క్రీస్తయితే
దివ్య పుత్రునిలో యిమిడియున్న జనులందరికీ మాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

సమస్త విశ్వ మాతృప్రేమకు ప్రతిరూపము
అనంత దివ్య ప్రేమకు ప్రభువిచ్చిన స్త్రీ రూపం
సకల జగతిపై వాత్సల్య వరాలు కురిపించు అమ్మరూపం
భూ భువర్లోకములను పాలించు దేవమాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

పవిత్రాగ్ని జ్వాలల కౌగిలిలో పునీతమై
సమస్త ప్రాణికోటిని పోషించు
అనంత తేజో స్వరూపమునకు చనుబాలిచ్చి పోషించిన
దివ్య మహిమ స్వరూపిణి
క్రీస్తు వెలుగులో ధన్యత్వము నందిన
సకల పునీతుల మాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

గర్భము ధరింపక మునుపే
దేవుని హృదయమున ధరించిన సర్వేశ్వరుని మాత
సకల ధన్యత్వములతో దైవత్వస్థాయికి ఎదిగిన
పరమ విశిష్ట సృష్టి ప్రాణి
సమస్త మహిళా లోకమందు అనంత మహిమ నందిన
ధన్యమాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

**మరియమాత సుభాషితాలు**

మదినిండా పరోపకార చింతన
ప్రతి ఒక్కరికీ సహాయపడాలన్న తపన
కోర్కెలను జయించిన ధీరమాత
మా మంచి తల్లి మరియమాత.

* * *

విశ్వాసులకు వరప్రసాద ఆహారము నందించు జ్ఞానతల్లి
పాపాత్ముల మన్నింపుకై మనవిచేయు సహరక్షకి
నిరతము నరులను కాచికాపాడు నిత్య సహాయమాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

పరమ గురువును కనిపెంచిన గురుమాత
సజీవ వాక్కునకు దైవ భక్తిని
విద్యాబుద్ధిని నేర్పించిన మంచి ఉపాధ్యాయిని
ఆరాధనీయునిచే ఆరాధనా విధానము అలవరిచిన ఆరాధనీయురాలు
సమస్త ప్రపంచ కథోలిక గురువుల మాత
**మా మంచి తల్లి మరియమాత.**

* * *

దేవుని గొర్రెపిల్లను బలికి సిద్ధముచేసిన పుణ్యమూర్తి
కల్వరిపై దివ్య పుత్రుని తండ్రికి సమర్పించిన త్యాగమూర్తి
పరమ పితకు తన్నుతాను అర్పించుకొన్న
స్వయం అర్పిత విధేయ సుగంధ శ్రీచందనము
హృదయములలో భక్తి భావములు పుట్టించు క్రైస్తవుల మాత
మా మంచి తల్లి మరియమాత.

* * *

రక్షణ జ్యోతిని పుడమిపై వెలిగించిన
విశిష్ట స్వయం ప్రేషిత సుందరమూర్తి
ప్రార్థనా ఊతం అందించి
పాపపు ఊబి నుండి జ్ఞాన బిడ్డలను వెలికితీయు
పిత దేవుని ప్రియ పుత్రుకి
విశ్వాసులపై క్రీస్తు వెలుగును గుమ్మరించు విజ్ఞాపన మాత
మా మంచి తల్లి మరియమాత.

* * *

నీరు లేనిదే సముద్రము లేదు...
సూర్యుడు లేనిదే ఆకాశము లేదు..
జలజల జల గీతం లేనిదే భూగోళం లేదు
తల్లి ప్రేమ లేనిదే మానవ లోకం లేదు...
ధన్యత ప్రార్థనా బలం లేనిదే కతోలిక శ్రీసభ లేదు..
జపమాల తోడు లేనిదే పరలోక భాగ్యం లేదు.
ఆ తల్లి అకుంఠిత విధేయత చూపనిదే
అవనిపై ఆది వాక్కోదయమే లేదు....
మానవ రక్షణ ప్రణాళికా లేదు...
ప్రార్థనలతో పవిత్రాగ్ని కురిపించు పావన మాత
మా మంచి తల్లి మరియమాత.

* * *

మహోత్కృష్ట మహిమాన్విత మాతా...
ఆది నాథమునకు మానవ జన్మ నిచ్చుటకై
పూర్తి స్వేచ్ఛాలోచనతో
హృదయ పూర్వకముగా అంగీకరించిన కన్యకవు
శాశ్వత వాక్కునకు శరీరమను వస్త్రమును
నీ రక్తమాంసముల నుండి వసగిన మాతవు
మాతృ ప్రేమను స్తన్యముగా నిచ్చి
దేవుని తొలి మాటను
పసితనమున అల్లారు ముద్దుగా పోషించిన అమ్మవు,
దైవ చిత్తమును నెరవేర్చుటలో
కుమార సర్వేశ్వరునకు సంపూర్ణముగా సహకరించిన జననివి,
శిలువ వెంట మహా దైన్యముతో నడచిన దీనతవు
సర్వేశ్వరుని మానవ పాప పరిహారార్థ
శిలువ బలి యాగమునకు ప్రత్యక్ష సాక్షిగా
మహా రోధనముతో శిలువ క్రింద నిలచిన వేదనా మూర్తివి,
అపోస్తలులపై ఆత్మ దేవుడు వేంచేయునట్లు
నిరంతర ప్రార్థనలతో వేడుకొనిన పరమ పవిత్రతవు
అమ్మా "దివ్య సత్ప్రసాదము యొక్క మాతా"
నీ పుత్రుడు కాదనని నీ యొక్క వేడుదల ద్వారా
దివ్య ప్రసాద వెలుగు రాజ్యమునకు వారసులమగు భాగ్యమును
మాకునూ అనుగ్రహించునట్లు మా తరపున
మీ దివ్య కుమారుని వేడుకొనుము... తల్లీ
మా మంచి తల్లి మరియమాత.

* * *






బ్రదర్ సిహెచ్. గ్రెగరి, యస్.డి.బి.
డాన్‌బోస్కో, కర్నూలు
ఫోన్ : +91 9849085972

"నొప్పిలేని పోరాటం
ఏ గొప్ప ఇవ్వదులే
నిప్పుల నడకలు తప్పవులే
గమ్యం చేరే దారుల్లో
ప్రతి ఆటా పోరాట మంటూ
పట్టు బిగిస్తారు నిజమైన
క్రైస్తవ దేశభక్తులు !
శాంతి కాముక భారతీయులుగా
మనం మారాలి - జనాన్ని మార్చాలి."

**అవును నిజమే - ఎందుకంటే?**

దాన గుణం, ఉన్నంతలో ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయడం ఓ మహోన్నత గుణం. ఇవ్వడం ఓ కళ. ఇచ్చే క్రైస్తవుడు నిస్సందేహంగా ఓ ధన్యజీవి. క్రైస్తవునికి విజయాన్ని చేకూర్చే సుగుణాల్లో "ఇవ్వడం" అనేది ఎంతో ప్రధానమైనది. ఇతరులకు దేన్నైనా బహుమతిగా అందించే ముందు, మనకు మనమే దేన్నైనా బహుమతిగా ఇచ్చుకోవాల్సిన బహుమతులను, పునీతులు ఎపుడో విశద పరచారు. వాటిని మనకు మనమే ఇచ్చుకోవడంవల్ల ముందుగా మనం విజయం సాధిస్తాం. ప్రేమ, దయ, ఆనందం, అర్థం చేసుకోవడం, సానుభూతి, సహానుభూతి, సహనం, క్షమ అనేవి హృదయానికి సంబంధించిన బహుమతులు.

గుణాత్మక ఆలోచనలు, వాస్తవ కలలు, ప్రయోజనం చేకూర్చే పనులు, ఆదర్శవంతంగా జీవించడం, రస హృదయం కలిగి ఉండటం, నియమ నిష్టలతో, జీవించడం, అనేవి మనసు లేదా బుద్ధికి సంబంధించిన బహుమతులు.

ప్రార్థన చేయడం, ముందు చూపు కలిగి వుండటం, శారీరక, మానసిక అందాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయడం, నిస్వార్థపు కోరికలు, సర్వజనుల శాంతికి పాటుబడటం, ఆత్మ విశ్వాసము కలిగి ఉండటం అనేవి క్రైస్తవులైన మనకు మనమే ఇచ్చుకొనే ఉత్సాహపు బహుమతులు. ఇవ్వడమనే ప్రకృతి సూత్రానికి కుల, మత, జాతి, ప్రాంత, లింగ భేదాలు ఉండనే ఉండవు. అది సర్వకాల సర్వావస్థలో పనిచేసే స్వార్థ జనీన విజయసూత్రం. వాటిని పాటించే క్రైస్తవుడే నిజమైన దేశభక్తుడుగా ఉండగలడు.

**క్రైస్తవుడు వీటిని నెరవేర్చ బద్ధుడైయున్నాడు.**

అధికారులు, రాజులు, ప్రభుత్వాలను ఏర్పరచని దేవుడే ... వారి విషయంలో ఏలా ప్రవర్తించమని ఆయన కోరాడో– క్రైస్తవుడు అవి నెరవేర్చ బద్ధుడైయున్నాడు.

1. క్రైస్తవులు ఈ దేశ చట్టాలను గౌరవించి, పన్నులు తప్పనిసరిగా కట్టుదురు (మత్తయి 22:17-21).
2. క్రైస్తవులు అధికారులకు లోబడుదురు. ఎందుకంటే అధికారం దేవునివలన కలిగినదని భావించెదరు (రోమా 13:1-4).
3. అధికారులు దేవుని పరిచారకులని గుర్తించి, క్రైస్తవులు వానికి లోబడుదురు (రోమా 13:4).
4. క్రైస్తవులు రాజులను, పరిపాలకులను, సన్మానించెదరు. క్రైస్తవులు ప్రభువు నిమిత్తం చట్టాలకు లోబడియుందురు (1పేతురు 2:17).
5. క్రైస్తవులు దేశమును గూర్చి, దేశ నాయకులను గూర్చి అనుదినము ప్రార్థించుదురు (1తిమోతి 2:1-2).
6. క్రైస్తవులు లంచము పుచ్చుకొనరు. అది దేశమును పాడుచేసే ప్రక్రియని తలంతురు (ద్వితి 16:19) మరియు (సామె. 29:4).
7. క్రైస్తవులు హత్యలు, దొంగతనం, వ్యభిచారం, అబద్ధ సాక్ష్యం పలకరు. దేశమును పాడుచేయరు. తన వలె తన పొరుగువానిని ప్రేమించుదురు (నిర్గమ 20:12-17).
8. క్రైస్తవులు దేశములోని బీదలపట్ల కనికరము చూపుదురు (గలతి 6:10, గలతి 2:10, యాకోబు 1:27, 1తిమోతి 5:16).
9. క్రైస్తవుల ప్రవర్తనవల్ల తనకు, తన కుటుంబానికి, తన బంధువులకు, తన చుట్టూ వున్నవారికి, తన గ్రామానికి, పట్టణానికి తన దేశానికి మేలు, క్షేమము కలుగునట్లు నిజమైన దేశభక్తులుగా మెలుగుదురు.

**ప్రపంచములో బలమైనది :**

- ప్రపంచములో బలమైనది ఇనుము.
  అది అన్నిటినీ కట్ చేస్తుంది.
- ఇనుము కంటే బలమైనది అగ్గి,
  అది ఇనుమును కరిగించేస్తుంది.
- అగ్గి కంటే బలమైనది నీళ్ళు, అది అగ్గిని ఆర్పేస్తుంది.
- నీళ్ళకంటే బలమైనవాడు క్రైస్తవుడు,
  క్రైస్తవుడు ఆ నీళ్ళనే త్రాగేస్తాడు.
- క్రైస్తవునికంటే బలమైనది మరణం,
  అది క్రైస్తవుని ప్రాణం తీస్తుంది.
- మరణం కంటే బలమైనది ప్రార్థన,
  (అది) ఆ ప్రార్థన క్రైస్తవుని మృత్యువును జయిస్తుంది.

**కావున ఓ క్రైస్తవుడా! వాక్యం చదువు.**

నీవు ఒంటరిగా ఉన్నపుడు తోడుకావాలా?
అయితే – వాక్యం చదువు.
నీవు బాధలలో ఉన్నపుడు ఓదార్పు కావాలా?
అయితే – వాక్యం చదువు.
నీవు కష్టాల్లో ఉన్నపుడు విడుదల కావాలా?
అయితే – వాక్యం చదువు.
నీవు దేశమాలిన్యంలో పడిపోతున్నపుడు దేవుని గద్దింపు కావాలా?
అయితే – వాక్యం చదువు.
ఎందుకంటే దేవుడు వాక్యమై యున్నాడు.

**ఏది ఏమైనా!**

దేవుడే మా ఆస్తి
దేవుడే మా ఉద్యోగం
దేవుడే మా కాపరి
దేవుడే మా ఊపిరి
దేవుడే మా జీవితం
దేవుడే మా హోదా
దేవుడే మా ఐశ్వర్యం
దేవుడే మా భరోసా!

ఆయన క్రైస్తవులుగా మమ్మల్ని పిలిచాడు.
మేము ఆయనకు చెందిన వారము
ప్రాణం ఉన్నా, ప్రాణం పోయినా
క్రైస్తవులుగా నిజమైన దేశ భక్తులుగా
ఆయన కోసమే బ్రతుకుతాం
ఆయన కోసం చనిపోతాం.

# వ్యవసాయ శాస్త్రవేత్తగా డాన్‌బోస్కో స్కూల్ వైరా పూర్వ విద్యార్థిని

**వైరా, ఖమ్మం, తెలంగాణ :** సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆ యువతి ప్రతిష్టాత్మక సంస్థలో కొలువు సాధించింది. డాన్‌బోస్కో స్కూల్ వైరాలో ఎల్.కె.జి. నుండి 8వ తరగతి వరకు (1998-2008) విద్యాభ్యాసాన్ని కొనసాగించింది. ఏఆర్ఎస్ పరీక్షలో దేశ వ్యాప్తంగా నాలుగో ర్యాంకు సాధించి ఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్‌లో శాస్త్రవత్తేగా ఎంపికైంది. కొనిజర్ల మండలం పల్లిపాడుకు చెందిన కంచేటి మృణాళిని ఈ ఘనత సాధించింది. జాతీయ స్థాయిలో అగ్రికల్చరల్ రీసెర్చ్ సైంటిస్ట్ ఆగ్రో నమీ విభాగంలో ఎనిమిది పోస్టులకు అవకాశం ఉండగా, అందులో జనరల్ కేటగిరిలో నాలుగు పోస్టులు మాత్రమే ఉంటాయి. ఇందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు పోటీ పడుతుంటారు. ఈ పోస్టు ఎంపిక కోసం గ్రూప్స్ పరీక్ష మాదిరిగానే ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ ఉంటాయి. ఈ పరీక్ష గతేడాది జూన్‌లో నిర్వహించగా ఈ ఏడాది మేలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి విడుదలయిన ఫలితాల్లో కంచేటి మృణాళిని అగ్రోనమీ విభాగంలో నాలుగో స్థానం సాధించి ప్రతిష్టాత్మకమైన కొలువు సాధించింది.

**మొదటి నుండి అత్యుత్తమ ప్రతిభే :** పల్లిపాడుకు చెందిన కందేటి వెంకటేశ్వరరావు, శేషారత్నం దంపతుల కుమార్తె అయిన మృణాళిని బాల్యం నుండే చురుకుగా ఉండేది. తల్లి దండ్రులు ఉన్న కొద్దిపాటి భూమి వ్యవసాయం చేస్తూ చూసిన ఆమెకు వ్యవసాయం ఆసక్తి కలిగి అగ్రికల్చర్ బిఎస్‌సీలో చేరింది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఏజీ బిఎస్‌సీ పూర్తి చేసి బాపట్లలోని వ్యవసాయ కళాశాలలో ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసింది. ఎంఎస్సీ అగ్రోనమీ విభాగంలో 92 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. అనంతరం కడపలోని బద్వేలు వ్యవసాయ కళాశాలలో అసిస్టెంట్



ప్రొఫెసర్‌గా ఏడాది కాలం పనిచేసింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆగ్రోనమీలో పిహెచ్‌డీ చేసి విశ్వవిద్యాలయ స్థాయిలో అగ్రగామిగా నిలిచింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి ఆగ్రోనమీ శాస్త్రవేత్తగా మృణాళిని ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు అభినందించారు.






## మరియాపురంలోని డాన్ బోస్కో పాఠశాలలో కొత్త బస్సుల ప్రారంభోత్సవం




**<u>జూలై 5, 2019, మరియాపురం, తెలంగాణ:</u>** మరియాపురంలోని డాన్ బాస్కో స్కూల్‌కు ఐదు పాఠశాల బస్సులను విరాళంగా ఇచ్చారు. వాటిలో రెండు డాన్ బాస్కో స్కూల్, వైరాకి, మరో రెండు బస్సులు రావులపాలెం మరియు పుంగనూర్‌లకు ఒక్కొక్కటి ఇవ్వబడ్డాయి. ఆ ఐదు పాఠశాల బస్సుల ప్రధాన దాత మరియు లబ్ధిదారుడు, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ శ్రీ రాధాకృష్ణ గారు కొత్త బస్సుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా మరియాపురంలోని డాన్ బాస్కో పాఠశాలలో నూతన విద్యాసంవత్సరాన్ని కూడా ప్రారంభించారు.

ఉదయం 11.30 గంటలకు పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ మారంరెడ్డి విజయ ప్రకాష్ గారు, మేనేజ్‌మెంట్, స్టాఫ్ మరియు విద్యార్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నూతన విద్యా సంవత్సరానికి కొత్త బస్సుల ఆశీర్వాదం మరియు ప్రారంభోత్సవంతో ఈ వేడుకలు ప్రారంభయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణ, అలాగే మాజీ ప్రొవిన్షియల్ మరియు దక్షిణాసియా మిషన్ ప్రొక్యూర్ డైరెక్టర్, ఫాదర్ మద్దిశెట్టి నోయెల్, హైదరాబాద్ సెయింట్ జోసఫ్ ప్రావిన్స్ ప్రావిన్షియల్, ఫాదర్ తాతిరెడ్డి విజయ భాస్కర్, మిస్టర్ సామ్రాట్ గంగూలీ, హెడ్ రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్, బోస్కోనెట్, డిల్లీ, ఫాదర్ వట్టి రాయప్ప, కరస్పాండెంట్ మరియు ఫాదర్ సుధాకర్ బెల్లంకొండ, బోస్కో సేవా కేంద్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మొదలగువారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తరువాత, 8 మరియు 9 తరగతుల విద్యార్థులు ఒక నృత్యమును నిర్వహించారు. ముఖ్యఅతిథి శ్రీ రాధాకృష్ణ గారిని శాలువతో సత్కరించారు. ప్రావిన్షియల్ గారు శ్రీ రాధాకృష్ణ గారికి ఇటలీలోని టూరిన్ నుండి తీసుకొచ్చిన డాన్ బాస్కో పతకాన్ని అందజేశారు. డాన్ బాస్కో స్కూల్, మరియాపురం, బోస్కో సేవా కేంద్రం మరియు బోస్కో నెట్, పాల్గొన్న సిబ్బంది, నిర్వాహకులు, ఉపాధ్యాయులు డాన్ బాస్కో పాఠశాలలకు బస్సులను బహూకరించినందుకు, సహాయం చేసినందుకు మరియు ముఖ్యంగా మరియాపురంలోని డాన్ బోస్కో పాఠశాలకు జి.ఐ.సి ఇండియా యొక్క ఉద్యోగులు, నిర్వాహకులు మరియు నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలోని యువతకు మరియు పేదలకు సానుకూల వ్యత్యాసం కలిగించే లక్ష్యంగా పనిచేస్తున్నందులకు జి.ఐ.సి. ఇండియాకు కృతజ్ఞతలు.

## గుణదలలో నూతన డాన్ బోస్కో పాఠశాల భవన ఆశీర్వాదం మరియు కొత్త విద్యాసంవత్సర ఆవిష్కరణ






**<u>13 జూలై, 2019, డాన్ బోస్కో స్కూల్, గుణదల:</u>** నూతన డాన్ బోస్కో పాఠశాల భవన ఆశీర్వాదం మరియు కొత్త విద్యాసంవత్సర ఆవిష్కరణను గుణదలలో జూలై 13, 2019 న ఉదయం 10.00 గంటలకు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బిషప్ మోస్ట్ రెవ. జోసెఫ్ రాజారావుగారు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమం స్వాగత నృత్యంతో ప్రారంభమైంది, తరువాత జానపద నృత్యం మరియు ప్రముఖుల సందేశాలతో కార్యక్రమం కొనసాగింది.

ఫాదర్ రెక్టర్ మరియు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ గార్లపాటి మైఖేల్ కిషోర్ గుణదల వద్ద ఒక కొత్త పాఠశాలను ప్రారంభించడానికి ఆ సర్వశక్తిమంతుడైన దేవుడు అన్నివిధాలా తన కృపావరములను అనుగ్రహించినందులకు కృతజ్ఞతలు తెలిపారు మరియు సభకు ప్రత్యేకించి ముఖ్యఅతిథిగ విచ్చేసిన విజయవాడ బిషప్ మోస్ట్ రెవ. జోసఫ్ రాజారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన హైదరాబాద్ ప్రావిన్స్ యొక్క ప్రావిన్షియల్ ఫాదర్ తాతిరెడ్డి విజయ భాస్కర్, వైస్ ప్రావిన్షియల్, ఫాదర్ శాంతియాగు థామస్, ఎకనామర్, ఫాస్ జోస్ ఆంద్రోత్, ప్రావిన్షియల్ కౌన్సిలర్లు, తదితర గురువులు, కన్యస్త్రీలకు ఫాదర్ కిషోర్ గారు స్వాగతం పలికారు. ప్రముఖులను తక్షణమే సత్కరించారు. ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులందరినీ ఆయన హృదయ పూర్వకంగా స్వాగతించారు.

హైదరాబాద్ సెయింట్ జోసఫ్ ప్రావిన్స్ ప్రావిన్షియల్ తాతిరెడ్డి విజయ భాస్కర్ తన సందేశాన్ని ఇచ్చారు. మంచి పౌరులుగా ఉండటానికి మరియు విద్యా వ్యవస్థాపకుడు డాన్ బోస్కోగారి యొక్క మనస్సు మరియు హృదయానికి అనుగుణంగా యువతకు ఇవ్వవలసిన విద్యను అందించాలని సూచించారు. ఇప్పటిదాకా సెమినరీగా వున్న ఈ బిల్డింగుని చాలా తక్కువ వ్యవధిలో పాఠశాలగా ఓ మంచి ఆక ృతిని తీసుకురావడానికి కృషిసలిపిన జట్టు ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. ఈ కల వెనుక ఉన్న ఫాదర్ గార్లపాటి మైఖేల్ కిషోర్ మరియు ఫాదర్ ఫాదర్ జోస్ ఆంద్రోత్ గార్ల సకాల మద్దతు మరియు మార్గదర్శకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సుమారు 136 దేశాలలో సలేషియన్ గురువులు పనిచేస్తున్నారని వైస్ ప్రావిన్షియల్ ఫాదర్ థామస్ శాంతియాగో చెప్పారు. విద్యా విధానం, నిజాయితీగల మరియు బాధ్యతా యుతమైన పౌరులను సృష్టించే బాధ్యత పాఠశాల మరియు తల్లిదండ్రులపై ఉంటుందని తెలిపారు.

ముఖ్య అతిథి విజయవాడ బిషప్ మోస్ట్ రెవ్ జోసఫ్ రాజారావు గారు తన సందేశంలో విద్యార్థులు తమ జీవన నాడి అయిన ఉపాధ్యాయులకు క ృతజ్ఞతలు చెప్పడం నేర్చుకోవడానికి "గురుదక్షిణ" అనే పదాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇది ఒక అధ్యయనం లేదా అధికారికంగా విద్య పూర్తయిన తర్వాత, లేదా ఒక ఆధ్యాత్మిక మార్గదర్శికి అంగీకారం తర్వాత ఒకరి గురువుకి తిరిగి చెల్లించే దక్షిణం. సాంప్రదాయ అంగీకారం, గౌరవం మరియు కృతజ్ఞతా భావం... ఇవన్నీ విద్యార్థి మరియు ఉపాధ్యాయుల మధ్య పరస్పరం జరిగే అనుబంధ ప్రక్రియ అని వ్యాఖ్యానించారు. డాన్ బాస్కోగారి అడుగుజాడల్లో, గుణదల మరియు చుట్టుపక్కల ఉన్న యువకుల జీవితాలలో విద్యా వికాసాన్ని, జ్ఞానాన్ని అందించడానికి సి.బి.ఎస్.ఇ. సిలబస్‌తో ఈ పాఠశాలను ప్రారంభించినందుకు బిషప్ మోస్ట్ రెవ్ జోసఫ్ రాజారావు గారు డాన్ బోస్కో సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. వారు కూడా దయాసిస్ నుండి సరైన సహాయం మరియు సహకారాన్ని అందిస్తామని వాగ్దానం చేశారు.

ప్రిన్సిపాల్ గారైన ఫాదర్ పసల భాస్కర్ తన వందన సమర్పణలో, ఈ క్రొత్త పాఠశాలను ఆవిష్కరించడం మరియు విద్యాసంవత్సరాన్ని ప్రారంభించడం ఓ గొప్ప విజయమని తెలిపారు. ఈ విజయం వెనుకవున్న ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతముతో ఈ కార్యక్రమము ముగిసింది.




సేకరణ : సిహెచ్. మర్రెడ్డి, 9912132037, గుంటూరు

1. దేవుని కుడిచేతిలో ఏమి వున్నది? అందు ఎన్ని ముద్రలచే ముద్రింపబడినవి?
2. ఏ జాతి, ఏ సంతతిలోని శ్రేష్ఠుడు దానిని తెరచెను?
3. నాలుగు జీవులు, ఇరువది నలుగురు పెద్దలు గొఱ్ఱె పిల్ల ఎదుట ఎలా ఉండిరి?
4. వారు క్రొత్త పాటను ఎట్లు పాడిరి?
5. త్రిలోక మందలి ప్రతి జీవి ఎట్లు దేవుని స్తుతించాయి?
6. జీవులలో మొదటి జీవి మొదటి ముద్రను విప్పినప్పుడు ఏమి జరిగింది?
7. ఇంకా అక్కడ ఏమి వున్నది? అది ఏ రంగు కలగినది?
8. రెండవ గుఱ్ఱము ఏ రంగు కలిగియున్నది? దాని శక్తి ఎట్టిది?
9. మూడవ ముద్రను విప్పినపుడు ఏమి సంభవించినది?
10. ఎ) మిగతా ముద్రలు విప్పినప్పుడు ఏమి సంభవించినది? బి) పాత నిబంధన గ్రంథములోని 22వ పుస్తకము ఏది? అందు ఎన్ని అధ్యాయములు కలవు?

## జులై నెల బైబిల్ క్విజ్ విజేతలు

కె. సంపంగిరావు గుంటూరు, డి.ఎస్.వి. విజయకుమారి గిద్దలూరు, డి. ఉదయతార కేసరపల్లి. పూదోట లక్ష్మీ సరోజిని, డి. ప్రకాశమ్మ, మల్లవరపు అమలీన్‌రాజా బి. తోమాసమ్మ గుంటూరు; ఎం. లక్ష్మయ్య ప్రొద్దుటూరు, డి. దేవకరుణానిధి గిద్దలూరు. డి. సుశీల, డి. సునీత జగ్గయ్యపేట.

**క్విజ్ మాస్టర్**
**బోస్కో మార్గం**
డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్
రింగ్‌రోడ్, గుంటూరు - 522 007
**E-mail :** dbprintmedia@gmail.com
Phone : 0863 - 2350832

## ఆంధ్రప్రదేశ్‌కు నూతన గవర్నర్

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా విశ్వ భూషణ్ హరిచందన్ బుధవారం ఉదయం 11.30 గం.లకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలుగు రాష్ట్రాలకు గవర్నర్‌గా నరసింహన్ వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్‌కు తొలి గవర్నర్‌గా ఒడిశాకు చెందిన విశ్వభూషణ్ హరిచందన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. కొత్త గవర్నర్‌కు సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర నూతన గవర్నర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు రావడం నాకు చాలా సంతోషంగా వుంది. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి కలిగించిందన్నారు.

## నిబంధనలు పాటించని బిల్డర్లకు వణుకు

కొనుగోలుదార్లకు చెప్పిన సమయానికి ఇళ్ళు/ఫ్లాట్లు అప్పగించకుండా ముప్పుతిప్పలు పెడతున్న స్థిరాస్తి అభివృద్ధి దార్లకు వెన్నులో వణుకు తెప్పించే ఆదేశాలను సుప్రీం కోర్టు జారీ చేసింది. వేలమంది ఫ్లాట్ కొనుగోలుదార్లను ఇబ్బంది పెడుతున్న ఆమ్రాపాలి గ్రూప్ రిజిస్ట్రేషన్‌ను స్థిరాస్తి చట్టం రెరా కింద రద్దు చేసింది. అంతేకాదు రాజధాని ఢిల్లీ, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఆ సంస్థకు ఉన్న కీలక భూములను లీజ్‌లను రద్దు చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్ట ప్రకారం వ్యవహరించని భవన నిర్మాణదార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులు జస్టిస్ అరున్ మిశ్రా, జస్టిస్ యు.యు. లలిత్‌లతో కూడిన బెంచ్ ఆదేశించింది.

## అమరావతికి రుణమివ్వలేం

రాజధాని అమరావతి నిర్మాణానికి రుణ ప్రతిపాదనపై ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ సైతం వెనక్కు తగ్గింది. అమరావతి సుస్థిర మౌలిక వసతులు సంస్థాగత అభివృద్ధి ప్రాజెక్టుకు రుణ ప్రతిపాదనను రద్దు చేసుకున్నాం. అది ఇక మా పరిశీలనలో లేనట్టే అని ఏఐఐబీ అధికార ప్రతినిధి లారెల్ అస్ట్‌ఫీల్డ్ తమకు ఈ మెయిల్ ద్వారా తెలియజేసినట్టు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది.




**PRAVAHINI**

**Don Bosco Communications,** BIRDY, Don Bosco Nagar Post, Bandlaguda Jagir,
Hyderabad - 500 086, T.S., India, Mobile : **9949579486**



# డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్

## ఉచిత ట్రైనింగ్



### ఓ యువతా! ఎటూ నీ పయనం ?

అకడమిక్ పరంగా అపజయం చెందానని నిరుత్సాహపడకు ఎన్నో మార్గాలు నీ ముందు కలవు,
కళ్ళు తెరచి చూసి నీ భవిష్యత్తుకు సరైన నిర్ణయం తీసుకో! ప్రస్తుత కాలం కాక, దీర్ఘకాలంగా ఆలోచించు!
అందుకు మీకు సహాయపడగలదు డాన్ బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్.

**135 దేశాలలో డాన్‌బోస్కో విద్యా సంస్థలు యువతకు వివిధ రంగాలలో సేవలను అందిస్తూ,
మన గుంటూరులో 1964 నుండి యువతకు ముద్రణా రంగంలో ఉచిత స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్న
డాన్ బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్ నందు చేరండి ఉచిత తర్ఫీదు పొందండి**



- డిప్లొమా యిన్ ప్రింటింగ్ టెక్నాలజిలో ట్రైనింగ్ పొందుటకు 10, వ తరగతి, ఇంటర్ పాస్/ఫెయిల్ అయిన యువతీ యువకులు అర్హులు
- వయస్సు : 18 సం॥రాలు లోపు గలవారు మాత్రమే
- కాలపరిమితి : రెండు సంవత్సరాలు
- హాస్టల్ మరియు భోజన సదుపాయము ఉచితము
- గవర్నమెంట్ మరియు డాన్ బోస్కో ప్రింటింగ్ డిప్లొమా సర్టిఫికెట్ ఇవ్వబడును
- రెండవ సంవత్సరములో ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వబడును.
- కోర్సు పూర్తి చేసుకొన్నవారికి దుబాయ్ ఎమరైట్స్‌లో ఉద్యోగము కల్పించబడును

**మా లక్ష్యం :** పేద-నిరుపేద యువతీ యువకులకు, అత్యంత ఆధునిక ప్రింటింగ్ పరికరాలలో తర్ఫీదునిచ్చి, నిరుద్యోగ సమస్యను నిర్మూలన చేస్తూ, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ ముద్రణా సాంకేతిక పాఠశాల యొక్క విశిష్ట లక్ష్యం.

రింగ్‌రోడ్, గుంటూరు - 522 007, ఫోన్ : 0863 - 2350832, 8330960969
మేనేజర్ : 9849169994, అసిస్టెంట్ మేనేజర్ : 8985868206

**ఓ కతోలిక యువతా !**

మన రాష్ట్రంలోని ప్రతి మేత్రాసనములోను, జిల్లాలోను, భారతావనిలోని ప్రతి రాష్ట్రములోను, ప్రపంచంలోని 134 దేశాలకు పైగా అన్ని స్థాయిలలో పలు రంగాలలో విశేష సేవలందిస్తున్న డాన్‌బోస్కో సభలో చేరి గురువుగా, బ్రదరుగా జీవితం అంకితం చేసుకోవాలని మా ఆశ, ఆకాంక్ష.



"మీరు నన్ను అనుసరింపుడు
మిమ్ము మనుష్యులను పట్టువారినిగా చేసెదను"
మత్తయి 4:19

# ఓ యువతా !

## సలేషియన్ సభకు స్వాగతం ! సుస్వాగతం !!

## "ఒక కుటుంబంలో ఒకరు గురువుగా వుండుట ఓ మహోన్నతమైన దైవ వరం"



రండి! డాన్‌బోస్కో గారి సభలో సభ్యులుగా చేరండి !!

"ప్రభువు మిమ్మల్ని పిలుస్తున్నారా ?
ప్రియ యువకులారా ! మీ ప్రతిభలను వెలికితీయండి, దేవుడు మీకొసగిన
వరములను ఇతరులతో పంచుకోండి. సువార్తికులుగా ఎదగండి.
మీ గొప్ప కలలను సాకారం చేసుకోండి." -పోప్ ఫ్రాన్సిస్

ప్రపంచములోని దాదాపు 134 దేశాలలో, సువార్త పరిచర్యకు,
యువకుల సేవకై అంకితం అయిన డాన్‌బోస్కో సభలో చేరండి.
పదవ తరగతి మరియు ఆ పైన చదివిన కథోలిక బాలురకు,
యువకులకు ఇదే మా ఆహ్వానం ...

**సంప్రదించవలసిన చిరునామాలు**


వొకేషన్ ప్రమోటర్
రెవ. ఫా. శరత్, యస్.డి.బి.,
డాన్‌బోస్కో ప్రొవిన్షియల్ హౌస్
డాన్‌బోస్కో నగర్ (పోస్ట్) బండ్లగూడ జాగీర్
హిమాయత్‌సాగర్ రోడ్, హైదరాబాద్ - 86,
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
ఫోన్ : 630 570 4889, 8978423606
Email: inhvocationpromoter@gmail.com

రెవ. ఫా. గార్లపాటి కిషోర్, యస్.డి.బి.,
రెక్టర్, డాన్‌బోస్కో నిలయం
కార్మెల్ నగర్, గుణదల, విజయవాడ
ఫోన్ : 0866 - 2450386,
9440869468